సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
గ్రేటర్ హైదరాబాద్
సోమవారం 12 ఫిబ్రవరి 2024 : పేజీలు 10

# డిప్యూటీ మేయర్ దారెటు?



- ఎటూ తేల్చుకోలేకపోతున్న మోతె శ్రీలత శోభన్ రెడ్డి
- బీఆర్ఎస్ పెద్దల తీరుపై అసంతృప్తి
- కొన్నాళ్లుగా పార్టీ కార్యక్రమాలకు దూరం
- కాంగ్రెస్‌లోకి వెళ్తారని ప్రచారం

సిటీబ్యూరో, మేజర్ న్యూస్ ; బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి పార్టీ మారనున్నారనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ప్రస్తుతం బీఆర్ఎస్లో కొనసాగుతున్న ఆమె కొన్నాళ్లుగా స్తబ్దుగా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం, కేడర్ బలోపేతానికి కృషి చేయడం వంటివి కనిపించడం లేదు. తాజాగా తెలంగాణ భవన్ లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిర్వహించిన కార్పొరేటర్ల సమావేశానికి సైతం ఆమె గైర్హాజరవడం చర్చనీయాంశం గా మారింది.

మిగతా 2లో

# రాహుల్‌ను పిఎమ్ చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

## మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అణగారిన వర్గాలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని దేశ ప్రజలు రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా కోరుకుంటున్నారని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ నుండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కొలన్ హన్మంత రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు కొనసాగాయి. ఈ చేరికల సందర్భంగా నిర్వహించిన సభకు ముఖ్య అతిథులుగా మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జ్, రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి,

మిగతా 2లో

# పేదలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

- ప్రభుత్వాసుపత్రులు, ఆరోగ్యశ్రీ బలోపేతం
- ప్రసాద్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర రజ నర్సింహా



హైదరాబాద్, మేజర్ న్యూస్ : పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్యశ్రీ బలోపేతం చేస్తున్నామని ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ తెలిపారు. కూకట్‌పల్లిలోని ప్రగతినగర్‌లో 'ప్రసాద్ హాస్పిటల్స్'ను ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే సుమ ప్రసాద్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనరసింహ మాట్లాడుతూ డాక్టర్ కేవీఆర్ ప్రసాద్ 1974లో నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో శ్రీదేవి నర్సింగ్ హోమ్‌ను ప్రారంభించారన్నారు. ఐదు దశాబ్దాలకు పైగా పేదలకు సేవలందించారని పేర్కొన్నారు. ఆయన కోడలు డాక్టర్ కే సుమ ప్రసాద్ ఆ వారసత్వాన్ని కొనసాగించడం విశేషమన్నారు.

మిగతా 2లో

# 'వడ్డెర్లకు న్యాయం చేస్తాం'



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ : జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేశ్ ఆధ్వర్యంలో వడ్డెర్ల ఆత్మగౌరవ సభ రవీంద్రభారతిలో ఘనంగాజరిగింది.రెండు తెలుగు రాష్ట్రాల నుండి వడ్డెర సామాజిక వర్గం పెద్ద ఎత్తున తరలి వచ్చింది.వడ్డెర్ల ఫెడరేషన్ ఏర్పాటుచేయాలని,ఎమ్మెల్సీ గా వేములకు అవకాశం ఇవ్వాలని పలువురు డిమాండ్ చేసారు. వడ్డెర్లు రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలని బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పోరాటం చేయనిదే హక్కులు సాధించుకోలేమని పొన్నం అన్నారు. గతప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిపోయిందని,

మిగతా 2లో

# రాహుల్‌ను పిఎమ్ చేయడమే కాంగ్రెస్ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి :** సహకార శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం మేడా కళ్యాణి శ్రీనివాస్ రావు దంపతులు, కంటెస్టెడ్ కార్పొరేటర్ వీరబాబు గౌడ్, దగ్గుబాటి సత్యనారాయణ రెడ్డి , దాసరి చందు ఆధ్వర్యంలో సుమారు 2 వందల మంది కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. పార్టీ లోకి చేరిన నాయకులకు మంత్రి తుమ్మలకాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. చేరికల అనంతరం ఏర్పాటు చేసిన సభను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకులు, కార్యకర్తలను మనస్పూర్తిగా ఆహ్వానిస్తున్నా మన్నా రు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులను కడుపులో పెట్టుకొని చూసుకునే బాధ్యత మాది అని అన్నారు. మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని తిరిగి కైవసం చేసుకుందామని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహించిన మల్కాజ్ గిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని తిరిగి గెలిపిం చుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మన డైనమిక్ లీడర్ రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలోపేతం చేయాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో మన సత్తా చాటాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్ నియోజకవర్గాలను గెలిపించుకుని దేశంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేవరకూ మనం నిద్ర పోకుండా కష్టపడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీలు నర్సారెడ్డి భూపతి రెడ్డి, కందాడి జ్యోత్స్న శివారెడ్డి, సొంటిరెడ్డి పున్నా రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి భవానీ రెడ్డి, నియోజకవర్గ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖరరెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మి, ఏ,బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గం లోని మున్సిపల్, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకురాళ్ళు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి :** ఉస్మానియా యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదివే రోజుల నుంచి శ్రీదేవి నర్సింగ్‌హోమ్ తెలుసన్నారు. ఈ ఆసుపత్రితో నలభై ఏళ్ల అనుబంధం ఉందన్నారు. ప్రసాద్ అనేది ఆరోగ్య సంరక్షణలో ప్రసిద్ధ బ్రాండ్ అన్నారు. ఇప్పుడు 150 పడకల ఆసుపత్రితో అత్యాధునిక వైద్య సాంకేతికత, మౌలిక సదుపాయాలతో ముందుకు వచ్చారన్నారు. ప్రపంచ స్థాయి ఆసుపత్రి వల్ల ఈ ప్రాంతంలోని ప్రజలు ప్రయోజనం పొందుతారన్నారు. ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్న సంఖ్యను పెంచామన్నారు. సామాన్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో రేట్లను సవరించామన్నారు. డిజిటల్ హెల్త్ కార్డుల అమలుకు ముఖ్యమంత్రి ఎంతో ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. మా ప్రభుత్వం ఆరోగ్య సంరక్షణ సేవలను అప్‌గ్రేడ్ చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ సందర్భంగా డాక్టర్ కే సుమ ప్రసాద్ మాట్లాడుతూ పదిహేనేళ్ళుగా కుకట్‌పల్లిలో వంధ్యత్వానికి ప్రాక్టీస్ చేస్తున్నానని చెప్పారు. ఆరోగ్య సంరక్షణ కోసం సంపూర్ణ వాతావరణాన్ని అందించడం సంతోషంగా ఉందన్నారు. మూడు దశాబ్దాలలో లక్ష మందికి పైగా రోగులకు చికిత్స చేశామన్నారు. పది వేల మంది ఆరోగ్యవంతమైన శిశువులకు పురుడు పోశామని తెలిపారు. శ్రీదేవి నర్సింగ్ హోమ్ ద్వారా అతి తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణ అందించాలన్న డాక్టర్ ప్రసాద్ దృఎక్పథాన్ని ముందుకు తీసుకు వెళ్లడం ఎనలేని ఆనందాన్ని ఇస్తుందన్నారు. నాచారంలో 120 పడకలతో మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించామన్నారు. ఇప్పుడు ప్రగతినగర్‌లో 150 పడకల ఆసుపత్రిని ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆధునిక సౌకర్యాలు ఈ ఆసుపత్రిలో కలవన్నారు. మా తదుపరి ఆసుపత్రి మణికొండలో అన్నారు. ఇది ఆరు నెలల్లో పూర్తవుతుందన్నారు. మా ప్రధాన లక్ష్యం.. సరసమైన ధరలలో అత్యున్నత ప్రమాణాలతో ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉంచడమన్నారు. ప్రసాద్ హాస్పిటల్స్ ఆరోగ్యశ్రీ, సీజీహెచ్ఎస్, ఈహెచ్ఎస్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ద్వారా గుర్తింపు పొందిందన్నారు. ఈ సందర్భంగా పార్టనర్ మల్కా కొమరయ్య మాట్లాడుతూ ప్రసాద్ హాస్పిటల్స్ అతి తక్కువ ఖర్చుతో కార్పొరేట్ హాస్పిటల్ స్టాండర్డ్ కేర్ అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్యులు ఉన్నారన్నారు. వీరిలో చాలా మందికి విదేశాల్లో పనిచేసిన అనుభవం కలదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీలు కే నవీన్ కుమార్, శంబీర్‌పూర్ రాజు, ఎమ్మెల్యేలు ఆరెకపూడి గాంధీ, మాధవరం కృఎష్ణా రావు, కేపీ వివేకానంద, బీ లక్ష్మా రెడ్డి, విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ప్రసాద్ ఆసుపత్రి గురించి:** డాక్టర్ కేవీఆర్ ప్రసాద్ 1974లో శ్రీదేవి నర్సింగ్ హోమ్‌ను ప్రారంభించారు. ఐదు దశాబ్దాలకు పైగా రోగులకు సేవలందిస్తున్నారు. ఆయన కోడలు 1990వ దశకంలో జంట నగరాలలో మొట్టమొదటి వంధ్యత్వ నిపుణురాలు, 2013లో నాచారంలో మల్టీ-స్పెషాలిటీ ఆసుపత్రి స్థాపించారు. ప్రసాద్ హాస్పిటల్స్ అనేది ప్రగతినగర్ రోడ్డులో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన 150 పడకల తృాఎతీయ సంరక్షణ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి. ఇతర దేశాలలో యూకే, యూఎస్ఏలలో శిక్షణ పొందిన 25 మంది సీనియర్ వైద్యులతో కూడిన పూర్తి బృాఎందం ఈ ఆసుపత్రిలో ఉంది. సరసమైన ధరలకు ప్రపంచ స్థాయి ఆరోగ్య సంరక్షణను అందించాలన్న లక్ష్యంతో యువ పారిశ్రామికవేత్తల బృాఎందం ఈ ఆసుపత్రిని నిర్వహిస్తుంది. ఎంఆర్ఐ, సీటీ స్కాన్, క్యాథ్ ల్యాబ్, ఎక్స్-రే, అడ్వాన్స్‌డ్ ల్యాబ్, డయాలసిస్‌తో సహా అన్ని అవసరమైన సేవలు 247 అందుబాటులో కలవు. న్యూరో సర్జరీలు, టోటల్ మోకాలి మార్పిడిలతో సహా అన్ని అధునాతన శస్త్రచికిత్సలను నిర్వహించడానికి ఆసుపత్రి పూర్తి సిద్ధంగా ఉంది. అంకితమైన క్రిటికల్-కేర్ టీమ్‌ను కలిగి ఉంది. అత్యాధునిక కార్డియాక్ ల్యాబ్, పీడియాట్రిక్ ఐసీయూతో పాటు, వికలాంగులైన పిల్లలు, పెద్దల కోసం ప్రత్యేక పునరావాస కేంద్రం కూడా ఉంది

# విద్యుత్ రంగ పరిరక్షణే ధ్యేయంగా ఉద్యమించాలి

## -ఏఐఎఫ్ఈఈ జాతీయ ప్రధాన కార్యదర్శి మోహన్‌శర్మ



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: విద్యుత్ రంగ పరిరక్షణే ధ్యేయంగా ఉద్యమించాలని ఏఐఎఫ్ఈఈ జాతీయ ప్రధాన కార్యదర్శి మోహన్‌శర్మ విద్యుత్ ఉద్యోగులకు పిలుపునిచ్చారు. వెంగళరావునగర్ డివిజన్ జీటీఎస్ కాలనీలోని జెన్కో ఆడిటోరియంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఆధ్వర్యంలో ఆదివారం రెండవ రోజు జరిగిన ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 16 వ సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మోహన్‌శర్మ మాట్లాడుతూ విద్యుత్ రంగ ప్రైవేటీకరణను ఎట్టి పరిస్థితులలో ఒప్పుకునేది లేదని, "ఎలక్ట్రిసిటీ అమెండ్‌మెంట్ బిల్లు-2022"ను రద్దు చేయాలని పేర్కొన్నారు. లేదంటే ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఎంతటి ఉద్యమాలకైనా వెనకాడబోమని హెచ్చరించారు. ఈ సందర్భ ంగా సదస్సుకు హాజరైన వివిధ రాష్ట్రాల ప్రతిని ధుల సమక్షంలో పలు తీర్మానాలు చేశారు. తీర్మానాలు:- విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ ఆపాలి. విద్యుత్ సవరణ బిల్లు-2022ను ఉపసంహరిం చుకోవాలి. ప్రజా వ్యతిరేకంగా ఉన్న విద్యుత్ సంస్కరణలను నిలిపివేయాలి. భారత ప్రభుత్వ నూతన విద్యుత్ విధానానికి వ్యతిరే కంగా, ప్రభుత్వ ఆర్థిక విధానానికి వ్యతిరేకంగా, సమాన పనికి సమాన వేతనంపై సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలని, అదేవిధంగా స్థిర కాల ఉపాధిపై, ధరల పెరుగుదలపై, ఉత్తర ప్రదేశ్ విద్యుత్ ఉద్యోగులకు అనుకూలంగా తదితర అంశాలపై తీర్మానాలు చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్ఈఈ జాతీయ ప్రధాన కార్యదర్శి మోహన్‌శర్మ, అధ్యక్షులు సద్రుద్దీన్ రానా, నేపాల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు రామేశ్వర్ పి.పాండిల్, ఏఐఎఫ్ఈఈ జాతీయ కార్యదర్శి కృష్ణభోయర్, ఉపాధ్యక్షులు ఎన్. పద్మారెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి.వెంకటేశ్వర్లు, జి.సాయిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధీర్, అడిషనల్ సెక్రటరీ వరప్రసాద్, యూనియన్ గౌరవ సలహాదారు జనార్ధన్‌రెడ్డి, వివిధ కంపెనీల నుండి డెలిగేట్స్ పాల్గొన్నారు. నూతన కమిటీని 26 మందితో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎస్.మూర్తి (తమిళనాడు), ప్రధాన కార్యదర్శిగా మోహన్‌శర్మ (మహారాష్ట్ర), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సమీ ఉల్లా (కర్ణాటక), తెలంగాణ నుండి ఉపాధ్యక్షులుగా వేమునూరి వెంకటేశ్వర్లు, ఉప ప్రధాన కార్యదర్శిగా జి.సాయిబాబు తదితరులు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమానికి టీఈఈ 1104 యూనియన్ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు జి.సాయిబాబు మాట్లాడుతూ రెండు రోజుల జాతీయ సదస్సు, ర్యాలీ, బహిరంగ సభ తదితర కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయని, శనివారం జరిగిన సదస్సుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి, మాజీ ఎంపి మల్లురవి, ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ అమర్‌జిత్ కౌర్ తదితరులు హాజరై తమ సంపూర్ణ మద్ధతు తెలియజేశారని వివరించారు....

# డిప్యూటీ మేయర్ దారెటు?

**మొదటి పేజీ తరువాయి :** ముఖ్య పనుల నేపథ్యం లోనే సమావేశానికి వెళ్లలేదని తన సన్నిహితులు డిప్యూటీ మేయర్ చెప్పినట్లు తెలుస్తుంది. మరోవైపు పార్టీ పెద్దల తీరుపై అసంతృాఎప్తి తో ఉన్నట్లు సమాచారం. దీంతో డిప్యూటీ మేయర్ దారెటు..? అనే చర్చ జరుగుతుంది.

**అప్రమత్తమైన బీఆర్ఎస్..** ఇప్పటికే మాజీ డిప్యూటీ మేయర్, బోరబండ కార్పొరేటర్ ఫసియుద్దిన్ కాంగ్రెస్ గూటికి చేరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి సైతం పార్టీ మారే అవకాశం ఉందనే వార్తలతో బీఆర్ఎస్ అధిష్టానం అప్రమత్తమైనట్లు తెలుస్తుంది. పార్టీ వీడనున్నారనే పుకార్ల నేపథ్యంలోనే ఆమెను బుజ్జగించేందుకే బీఆర్ఎస్ పెద్దలు రంగంలోకి దిగినట్లు సమాచారం.

**వేచి చూద్దాం.......** డిప్యూటీ మేయర్ పార్టీ మారటం ఖాయమని ఆమె సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది. డిప్యూటీ మేయర్ భర్త శోభన్ రెడ్డి టీఆరెస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు. రాజకీయ ప్రస్తానంలో ఇప్పటి వరకు గులాబీలోనే ఉన్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్ అధికారంలోకి రావడం, రాష్ట్రంలో బీఆరేస్ ఒడిదుడుకులు ఎదుర్కొంటుండటం తో హస్తం గూటికి చేరుతారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో పాటు శోభన్ రెడ్డి ఉప్పల్ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలనే ఆశయంతో ఉన్నప్పటికి ఇంత వరకు నెరవేరలేదు. ఈ నేపథ్యంలోనే హస్తం గూటికి చేరి అదృాఎష్టాన్ని పరీక్షించుకోవాలని యోచిస్తున్నట్లు తెలుస్తుంది. చూడాలి మరి డిప్యూటీ మేయర్ పార్టీ మారుతారో లేదో వేచి చూడాల్సిందే...

# 'వడ్డెర్లకు న్యాయం చేస్తాం'

**మొదటి పేజీ తరువాయి :** 1సంవత్సరం ఆగితే వడ్డెర్లకు ఫెడరేషన్ ఏర్పాటుచేసి నిధులను కూడా మంజూరు చేస్తామన్నారు. వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చేప్రక్రియరాజ్యాంగబద్ధమైన దని అన్నారు. దీనిపై తాము జాతీయస్థాయిలో పోరుచేస్తామన్నారు. మైనింగ్, క్రాంట్రాక్టుపనుల్లో రిజర్వేషన్ విషయమై పరిశీలిస్తామని పొన్నం హామీ ఇచ్చారు. పెద్ద కలలు, లక్ష్యాలు ఉండాలని వాటిని సాధించుకునేందుకు కృషిచేయాలని పొన్నం పేర్కొన్నారు. డిప్యూటి స్పీకర్ గడ్డం ప్రసాద్‌రావు మాట్లాడుతూ వడ్డెర్ల న్యాయమైన డిమాండ్ల సాధనకు కృషిచేస్తామని, సీఎం దృష్టికి ఈ డిమాండ్లను తీసుకువెళ్తామన్నారు. ఇమ్మిడి సిద్ధరామయ్య స్వామి ఆధ్యాత్మికగురువు, రవి, శివరాజ్, దేవరాజ్,, మల్లెనిర్మ, ఏసీ శ్రీనివాస్ కర్నాటక ఎమ్మెల్యే, హెచ్‌వీ వెంకటేశ్, గువ్వనోని రాములు, గుడితోటయాదయ్య, నర్సింహా, భవాని, భూమయ్య, బంగారయ్యలక్ష్మీకాంతయ్య, శివకమార్ తదితరులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నంలోని వడ్డెర విద్యార్థి హాస్టల్ నిర్మాణానికి ప్రభుత్వం సహకరిస్తే 700మంది విద్యార్థులకు సరిపడ 6అంతస్థుల భవనం నిర్మించి వడ్డెర బాలల విద్యావికాసానికి దోహదపడతామని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేశ్ పేర్కొన్నారు. గతప్రభ్వుం వడ్డెరలకు చెందిన జీవోలను వెనక్కుతీసుకుందని, వడ్డెర్లకు ఎలాంటి ఆర్థిక, హార్థిక సహకారం చేయలేనది వేములు ఆగ్రహం వ్యక్తం చేసారు. వడ్డెర ఫెడరేషన్ ఏర్పాటు చేసి నిధులు మంజూరు చేయాలని కోరారు. రామలింగం బృందం ధూంధాం అలరించింది.

# అమ్మవారి దయ ఉంటే అన్నీ ఉన్నట్టే

## ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : అమ్మ అనుగ్రహం ఉంటే వానికి లేనిదేమిలేదు. సర్వశక్తులు తానేఅయిన ఆతల్లి అనేక రూపాలలో పూజలందుకుంటున్న అమ్మవారిని, నమ్మకున్న వారికి అంతా శుభమే జరుగుతుందని, అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండి వారంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు అమ్మవారిని వేడుకున్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సూరారం లోని శ్రీ కట్ట మైసమ్మ తల్లి జాతర సందర్భంగా అమ్మవారిని ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ జీ.సురేష్ రెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, రాఘవరెడ్డి, గణేష్, వారాల వినోద్, ఆలయ కమిటీ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, స్థానికులు, భక్తులు పాల్గొన్నారు..

# భారతీయ కళ సంస్కృతి యొక్క వారసత్వం - సృజనాత్మకతకు నిదర్శనం




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: సంగమం 2024 శిబులాల్ ఫ్యామిలీ ఫిలాంత్రోపిక్ ఇనిషియేటివ్స్ (ఎస్ఎఫ్పిఐ)- ధ్రూపద్ మాస్ట్రో పండిట్ కిరీట్ సింగ్, సుఖద్ మాణిక్ ముండే, ఉదయ్ భవాల్కర్ తో కలిసి సంగమం యొక్క ఏడవ ఎడిషన్ ను బెంగళూరు లోని సెయింట్ జాన్స్ ఆడిటోరియంలో నిర్వహించింది. బెంగుళూరులోని వివిధ ప్రాంతాల నుండి వచ్చి పండిట్ ను కలిసిన శాస్త్రీయ సంగీత ఆరాధకులు ప్రత్యక్ష ధ్రూపద్ ప్రదర్శనను తిలకించారు. ఉదయ్ భల్వాల్కర్ అతని బృందం.అగ్రశ్రేణి ధ్రుపద్ గాత్ర విద్వాంసులుగా ప్రసిద్ధి చెందిన పండిట్ ఉదయ్ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న గుర్తింపు, ప్రజాదరణ, పునరుజ్జీవనంలో బలమైన ఎదిగిన శక్తి. అతను ఉస్తాద్ జియా ఫరీదుద్దీన్ దాగర్ (గాత్రం) ఉస్తాద్ జియా మొహియుద్దీన్ దాగర్ (రుద్ర-వీణ) యొక్క శిష్యుడు,ధ్రూపద్ సంప్రదాయానికి మహోన్నతమైన స్తంభాలు. పండిట్ స్వరంలో, రాగంలో లీనమైనప్పుడు స్వయం కరిగిపోతుందని, సంగీతం మాత్రమే మిగిలిపోతుందని ఉదయ్ జీ అభిప్రాయపడ్డారు. అతని ఆకర్షణీయమైన శైలి తో, పండిట్ ఉదయ్ తన కళారూపం ద్వారా అన్ని నేపథ్యాల ప్రేక్షకుల కు చేరువయ్యాడు, కమ్యూనికేట్ చేస్తాడు. 1985లో భోపాల్లో తన మొదటి ప్రదర్శన నుండి ఉదయ్ భారతదేశం, విదేశాలలో అనేక ప్రతిష్టాత్మకమైన పండుగలు కార్యక్రమాలలో ప్రదర్శన ఇచ్చాడు. సంగమం వ్యవస్థాపకులు కుమారి శిబులాల్,ఎస్డి శిబులాల్ సంగీతం పట్ల అపారమైన అభిరుచి నుండి జన్మించిన సంగమం భారతదేశ వారసత్వం, విభిన్న కళారూపాలను విస్తృత ప్రేక్షకులకు ప్రచారం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది, అదే సమయంలో మన సాంస్కృతిక వారసత్వంపై అవగాహన, పరిరక్షణను ప్రోత్సహిస్తుంది. సంగమంపై తన ఆలోచనలను పంచుకుంటూ, వ్యవస్థాపకురాలు (ఎస్ఎఫ్పిఐ) కుమారి శిబులాల్ మాట్లాడుతూ, సంగీతానికి ప్రజలను ఒకచోట చేర్చి, సరిహద్దులు, భేదాలకు అతీతంగా ఒక ఉమ్మడి వేదికను సృష్టించగల సామర్థ్యం ఉంది. శిబు, నేను ఇద్దరూ భారతీయ శాస్త్రీయ సంగీతం వైపు మొగ్గు చూపుతున్నాము, వారసత్వం సంస్కృతిపై మా అభిమానమే సంగమం కోసం కొన్ని సంవత్సరాల క్రితం బీజం వేసింది. ఈ చొరవ ద్వారా, భారతీయ సంగీతం మరియు నృత్య రూపాల గొప్పతనాన్ని చూసి స్ఫూర్తి పొందిన కళాభిమానులకు చేరువ కావాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.పండిట్ ఉదయ్ తన లైవ్ ధ్రుపద్ ప్రదర్శనలో ఇలా అభిప్రాయపడ్డాడు, కళాభిమానులను కలవడం ఎల్లప్పుడూ ఒక సంతృప్తికరమైన అనుభవం. విద్యావేత్తగా, ప్రదర్శనకారుడిగా నా 40 సంవత్సరాల అనుభవంతో, అందమైన పురాతన కళారూపాన్ని పంచుకోవడం నాకు ఎనలేని ఆనందాన్ని ఇస్తుంది. బెంగుళూరు ఎల్లప్పుడూ చాలా స్వాగతించేది, సంగమంలో ప్రదర్శన ఇవ్వడం చాలా ఆనందంగా ఉంది. ఇలాంటి కార్యక్రమాలు కళ,కళాకారులు ఆరాధకుల మధ్య అంతరాన్ని తొలగిస్తాయి.ధ్రూపద్ కూడా ఉత్తర భారతీయ శాస్త్రీయ సంగీతం యొక్క పురాతన జీవన సంప్రదాయాలలో ఒకటి, గొప్ప, ప్రాచీన భారతీయ తత్వాలు, దాని కళాత్మక విలువ వ్యవస్థల నుండి దాని మూలాలను పొందింది. ఇది సామవేదం యొక్క పవిత్ర సంస్కృత లిపి నుండి ఉద్భవించింది. సాంప్రదాయ గురు శిష్య పరంపరలో ధ్రూపద్ బోధించే వంశాన్ని ప్రోత్సహించడానికి సజీవంగా ఉంచే ప్రయత్నంలో, పండిట్ ఉదయ్ 'ధ్రుపద్ స్వర్కుల్' పేరుతో రెసిడెన్షియల్ గురుకులాన్ని స్థాపించారు. ఈ కళ యొక్క ఎంపిక చేసిన అర్హులైన సాధకులకు జ్ఞానం, శిక్షణను అందించాలనే లక్ష్యంతో ధ్రూపద్ రూపాన్ని ఇచ్చారు. 'గురు-శిష్య పరంపర' అనేది గురువుల ద్వారా యుగయుగాల ద్వారా అందించబడిన విలువైన జ్ఞానాన్ని తత్వశాస్త్రాన్ని అందించడానికి ఒక సర్వోత్కృష్టమైన భారతీయ ప్రక్రియ. ఎస్ఎఫ్పిఐ ఈ కళారూపాన్ని కొనసాగించడానికి ఆసక్తి ఉన్న పిల్లలకు ఈ పురాతన కళారూపాన్ని ప్రోత్సహించడానికి ధ్రూపద్ స్వర్కుల్తో కలిసి పనిచేసింది అని అన్నారు.

## విక్టోరి ప్లే గ్రౌండ్‌లో అనుభవంలేని వారిని ఇన్-ఛార్జీలుగా నియమించడం ఏంతవరకు సబబు-బద్దం సతీష్‌గౌడ్



అబిడ్స్ జోన్, మేజర్ న్యూస్ః గోషామహల్ నియోజకవర్గం ఇసామి యాబజార్‌లోని విక్టోరియా ప్లే గ్రౌండ్ నాడు ఇక్కడి క్రీడా కారులను అంతర్జా తీయ స్థాయి, జాతీయ స్థాయికి తీర్చిదిద్దిన ఘనత ఉందని, నేడు అంతటి పేరుగాంచిన ప్లే గ్రౌండ్‌కు సరియైన అనుభవంలేని వారిని ప్లే గ్రౌండ్ ఇన్‌ఛార్జీలుగా నియమించడం ఎంతవరకు సమం జసమని గోషామహల్ నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,విక్టరీ ప్లే గ్రౌండ్ ప్లేయర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బద్దం సతీష్‌గౌడ్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. బల్దియాలో రోజు రోజుకు క్రీడా విభాగం కుధించుకుపోతుందని, అనుభవంలేని వారిని ఇన్‌ఛార్జీలుగా నియమించడంవల్ల క్రీడకారులకు తప్పుడు సాంకేతాలు పోయే ప్రమాదం ఉందని,క్రీడలో తగిన అవగాహన ఉన్న వారినే ఇన్‌ఛార్జీగా నియమించేందుకు హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌గారు తగిన చొరవ తీసుకోవాలని ఆయన కోరారు. క్రీడల్లో మంచి అనుభవంగలవారిని ప్లే గ్రౌండ్‌కు ఇన్‌ఛార్జీగా నియమిస్తే, క్రీడాకారులుకూడ ఎంతో ఉత్సాహంతో పలు క్రీడల్లో తమ సత్తాను చాటిచెప్పి, నగరానికి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో మంచి పేరు,ప్రతిష్టలు తీసుకువచ్చేందుకు తగిన అవకాశం ఉందని బద్దం సతీష్‌గౌడ్ ప్రత్యేకంగా రాష్ట్ర మంత్రివర్యులను కోరారు.

## దేశంలో వాలంటైన్స్ డేను వ్యతిరేకించాలి

**-బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌రావు**



అబిడ్స్ జోన్,మేజర్‌న్యూస్ఃఫిబ్రవరి,14వ తేదిన దేశంలో ప్రేమ పేరిట అమాయక యువతులను మభ్యపెట్టి మోసగించే వాలంటైన్స్ డేను దేశ మంతటా నిషేధించేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చొరవ తీసుకోవాలని బజరంగ్ సేనా రాష్ట్ర అధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యా లయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వాలంటైన్స్ డే పేరిట దేశంలో పాశ్చాత్య నాగరికతను ప్రొత్సహిస్తున్నారని,విదేశీ సంస్కృతిని పారద్రోలవల్సిన బాధ్యత నేటి యువతమీద ఉందన్నారు. ఈ సమావేశంలో సేనా ప్రతినిధులు మనోజ్,రజినీతోపాటు కార్యదర్శులు,సభ్యులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్టీసీ కార్మికుల పక్షపాతిగా సర్కార్ నిలవాలి

**- ఈ బడ్జెట్ లోనే ఎదురు చూస్తున్న కార్మికులకు తీపి కబురు అందించాలి - కార్మిక యూనియన్లు రాజ్యాంగం కల్పించిన హక్కు**

**- గత ప్రభుత్వంలో అణిచివేతకు గురైన యూనియన్లను నేటి సర్కార్ పునరుద్ధరించాలి - కార్మికుల వేతన సవరణను ప్రభుత్వం పునహ సమీక్షించాలి - స్టాఫ్ అండ్ వర్కర్స్ ఐన్ టి యుసి యూనియన్ ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్: కార్మిక సమస్యల కోసం సంఘాలుగా ఏర్పడి పరిష్కరించుకోవడం రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఉద్యమ స్ఫూర్తితో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం యూనియన్లను రద్దు చేయడం కుటిల రాజకీయ నీతికి నిదర్శనం అని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఐన్ టి యుసి యూనియన్ ప్రధాన కార్యదర్శి కె రాజిరెడ్డి అన్నారు. కొత్త బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాండ్ల డబ్బులు చెల్లించడానికి ఆర్టీసికి డబ్బులు ఇవ్వడాన్ని మా యూనియన్ తరవున స్వాగతిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో వివక్షకు గురై నూతన ప్రభుత్వం ఏర్పడి ఆశతో ఎదురుచూస్తున్న కార్మికులకు ముఖ్యమంత్రి వెల్ ఫేర్ కమీటీలను రద్దు చేయక పోవడం మరియు యూనియన్లను అనుమతించక పోవడము చాల బాదకరమణి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వం కూడ ఆర్టీసిలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అవలంబించిన అప్రజాస్వామిక , నియంతపాలననే కొనాసాగిస్తుందా? అనే సందేహం ఆర్టిసి కార్మికుల్లో నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో మార్పు కోసం మా వంతు కృషి ఉందని, మేము ఆశించిన రీతిలో రాష్ట్రంలో మార్పు వచ్చిందని అన్నారు. అదే రీతిలోఆర్టీసిలో కాంగ్రెస్ మార్క్ ప్రజా పాలనను ఆశిస్తున్నామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నోట ఈ బడ్జెట్ లోపు ఆ మాట వెలువడుతుందని ఆర్టీసి కార్మికులు ఆశతో ఎదురు చూస్తున్నారని అన్నారు. వారి ఆశలకు అనుగుణంగా సర్కారు ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి కి వ ం న వి చే సు క ం టు న ్న ట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం మరియు పే స్కేల్స్ పైన కూడ ప్రకటిస్తారని వెయ్యి కండ్లతో ఎదురు చూస్తున్న ఆర్టీసి కార్మికులకు ప్రభుత్వం నేటి బడ్జెట్లో ఆ దిశగా ప్రకటించక పోవడంతో తీవ్ర నిరాశకు గురైనారు. 2013 నాటి వేతనాలతోనే ఈ రోజు పని చేస్తున్న ఆర్టీసి కార్మికుల సమస్యల పరిష్కరించడానికి ఇప్పటికైన ప్రభుత్వం ఆలోచించి బడ్జెట్ సమావేశాల లోవు పై సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.


## ఘనంగా బడ్స్ అండ్ బ్లూమ్స్ 16వ వార్షికోత్సవ వేడుకలు


**-సాంస్కృతిక కార్యక్రమాలతో అబ్బురపర్చిన చిన్నారులు**




వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: బడ్స్ అండ్ బ్లూమ్స్ ప్రైమరీ స్కూల్ 16 వ వార్షికోత్సవ వేడుకలు ఖైరతాబాద్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ (ఇండియా)లో ఘనంగా జరిగాయి. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ ఇంజనీర్, బడ్స్ అండ్ బ్లూమ్స్ చైర్‌పర్సన్ ఇంజనీర్ జి.సుధాకర్ అధ్యక్షత వహించిన ఈ వేడుకలకు తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మొదటి ఛైర్మన్ వి.ప్రకాష్‌రావు, వాటర్ మేనేజ్‌మెంట్ ఫోరం ఛైర్మన్ శ్యాం ప్రసాద్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు తల్లిదండ్రుల పట్ల గౌరవం, తల్లిదండ్రులకు తమ పిల్లల పట్ల ఉండే ప్రేమను స్కూల్ డైరెక్టర్ జి.శశిభూషణ్, కరస్పాండెంట్ జి.శాంతిప్రియ కళ్లకు కట్టినట్లు వివరించారు. అనంతరం స్కూల్ చిన్నారులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అబ్బురపర్చాయి.

# మంథన్ స్కూల్ విద్యార్థులకు అత్యుత్తమ కేంబ్రిడ్జ్ లెర్నర్ అవార్డులు







హైదరాబాద్, మేజర్ న్యూస్:

కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఎగ్జామినేషన్ సిరీస్‌లో మార్చి 2023 లో అసాధారణ ప్రతిభ కనబరిచిన మంథన్ స్కూల్ విద్యార్థులకు అత్యుత్తమ కేంబ్రిడ్జ్ లెర్నర్ అవార్డులు లభించాయి. మంథన్ స్కూల్లోని ముగ్గురు విద్యార్థులు ఈ అవార్డులు గెలుచుకున్నారు. ముంబైలోని లలిత్‌లో జరిగిన వేడుకలో ఈ అవార్డులు అందజేశారు. ప్రపంచంలోని 40 పైగా దేశాల నుంచి అత్యుత్తమ కేంబ్రిడ్జ్ లెర్నర్ అవార్డుల పరీక్షకు హాజరయ్యారు. విద్యార్థులు కేంబ్రిడ్జ్ ఐజీసీఎస్ఈ పరీక్షల్లో ప్రతిభ కనబరిచారు. కేంబ్రిడ్జ్ ఐజీసీఎస్ఈ ఎకనామిక్స్‌లో ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిన హాసిని, ఇషాన్, కేంబ్రిడ్జ్ ఐజీసీఎస్ఈ మ్యాథమెటిక్స్ (కోర్సువర్క్ లేకుండా), కేంబ్రిడ్జ్ ఐజీసీఎస్ఈ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీలో ప్రపంచంలో అగ్రగామిగా ఉన్న వివాన్ కు రెండు అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా మంథన్ పాఠశాల వైస్ ప్రిన్సిపాల్, అకడమిక్స్ సోషల్ స్టడీస్ హెడ్ రుచికా ఉపాధ్యాయ మాట్లాడుతూ ఈ అవార్డులు అభ్యాసకులు, సిబ్బంది ప్రతిభకు నిదర్శనమన్నారు. ఈ అవార్డులు అందుకోవడం మా ఉపాధ్యాయులు, విద్యార్థుల శ్రద్ధ, సంకల్పం, తెలివితేటలకు తార్కాణమని తెలిపారు. ఈ విజయాలు ఇతరులకు మార్గం సుగమం చేస్తాయన్నారు. భవిష్యత్తులో మరింతగా రాణించాలన్నారు.

# గత ప్రభుత్వం జలగోశకు శాశ్వత పరిష్కారం చూపింది

## ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : మాజీ సీఎం కేసీఆర్ మదినుంచి ఉద్భవించిన మిషన్ భగీరథ పథకం జలగోశకు శాశ్వత పరిష్కారం చూపిందని, ప్రతీ ఇంటికి నల్లా ద్వారా రక్షిత మంచినీరు అందుతున్నాయని, కాంగ్రెస్ పాలకుల అనుభవ రాహిత్యంతో తెలంగాణ ప్రజలకు నీటి కష్టాలు తప్పవని, తెలంగాణ ప్రజల ప్రయోజనాలను కేఆర్ఎంబీ తాకట్టు పెట్టారని ఎమ్మెల్యే కేపీ.వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ, తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం బిఆర్ఎస్ అధినేత ఈనెల 13న తలపెట్టిన ఛలో నల్లగొండ బహిరంగ సభ వాల్ పోస్టర్ ను ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలపై సర్వజనులు ఏకమై కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అకుంఠిత దీక్షతో సస్యశ్యామలంగా మారిందని అన్నారు. ఎంతో కష్టపడి నిర్మించుకున్న తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలకుల అనుభవ రాహిత్యంతో మరోమారు ఎడారిగా మారనుందని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ ప్రజలకు నీటి కష్టాలు తప్పవన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎప్పటికైనా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని, ఆయన పరిపాలన శ్రీరామరక్ష అని అన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఈనెల 13న తలపెట్టిన ఛలో నల్లగొండ భారీ బహిరంగ సభకు అన్ని వర్గాల ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, పాక్స్ డైరెక్టర్ పరిశె శ్రీనివాస్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, వుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, కెపి.వెంకటేష్, నవాబ్, వెంకటేష్, లక్ష్మయ్య, నర్సింగ్, తారా సింగ్, నవీన్, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బౌద్ధనగర్ డివిజన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు జె.ఎన్. అనిల్ కుమార్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బౌద్ధ నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి హరి గౌడ్, వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, కోశాధికారి మధుకర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కిరణ్ కుమార్, మహేష కుమార్ సెక్రెటరీలు శామ్, రాము, నవీన్, మహేష్, నర్సింగ్, ప్రతిష్ బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ విచ్చేసి నూతన కమిటీ పత్రాలను అందజేశారు.

# డెంటల్ క్లినిక్ హాస్పిటల్ ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధి ఆదర్శ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కృఎతిక డెంటల్ కేర్హాస్పిటల్ ను ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆదివారం కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్,నిర్వాహకులు డా.రాజేశ్వరి,రేవంత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేషెంట్ లకు మెరుగైన వైద్యం అందించి ఇలాంటి డెంటల్ కేర్ మరిన్ని బ్రాంచ్ లను ప్రారంభించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ నాయక్, కాశినాథ్ యాదవ్ , ఆసుపత్రి యాజమాన్యం రాజేశ్వరి దేవి, రేవంత్, సంగారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య దర్శన్ రైలు





హైదరాబాద్, మేజర్న్యూస్ : శ్రీ రాముడి దర్శనం కోసం అయోధ్య వెళ్తున్న చేవెళ్ల పార్లమెంట్ ప్రయాణికులకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి

# సికింద్రాబాద్ పార్లమెంటు అభివృద్ధి కోసం మేనిఫెస్టో




సోమాజిగూడ/మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పార్లమెంటు అభివృద్ధి కోసం కాంగ్రెస్ నేత, సీఏ వేణుగోపాల స్వామి ఆధ్వర్యంలో రూపొందించిన సికింద్రాబాద్ పార్లమెంటు మేనిఫెస్టోను కాంగ్రెస్ ఫర్ సికింద్రాబాద్ స్టూడెంట్స్, వర్కింగ్ ప్రొఫెషనల్ ప్రతినిధులు ఆదివారం ప్రెస్క్లబ్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ సారి సికింద్రాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ఇందులో భాగంగా సీఏ వేణుగోపాల స్వామి సారథ్యంలో నియోజక వర్గాల అభివృాఎద్ధికి ప్రభుత్వం నిధులతో పాటు స్వచ్ఛంద సంస్థల నిధులను కూడా వినియోగించేలా ప్రత్యేక మేనిఫెస్టో రూపొందించినట్లు తెలిపారు. రాహుల్ గాంధీ తలపెట్టిన భారత్జోడో న్యాయ యాత్రను స్ఫూర్తిగా తీసుకొని వేణుగోపాల స్వామి సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలోని ప్రతీ డివిజన్లో పాదయాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతీ నియోజక వర్గానికి ఆయన ద్వారా 2 కోట్ల సీఎస్ఆర్ నిధులను వెచ్చించనున్నట్లు వారు తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంటు పరిధిలో ఉన్న 40 డివిజన్లలో ప్రతీ బూత్లో ఒక కమిటీ వేసి ఆ కమిటీ ద్వారా సమస్యలను తెలుసుకొని వాటిని సీఎస్ఆర్ నిధుల ద్వారా అభివృాఎద్ధి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. సికింద్రాబాద్ పార్లమెంటును దేశంలోనే నెంబర్వన్గా తీర్చిదిద్దేందుకు తమ వద్ద అద్భుతమైన ప్రణాళికలు ఉన్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో హర్షవర్ధన్, రంగారెడ్డి, సుశ్రూత్, షరీఫ్, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

# డా.దాసరి వెంకటరమణకు మాచిరాజు బాలసాహిత్యపురస్కారం ప్రదానం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ః 'చందమామ కథలు వ్యక్తిత్వ వికాసం' పై దాసరి వెంకటరమణ పీహెచ్డీ పొందారు. రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ప్రభుత్వ ఉన్నతోద్యోగం చేస్తున్నారు. ఆనందం-పుస్తకానికి బాలసాహిత్యంలో కేంద్రసాహిత్యపురస్కారం పొందారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో బాల సాహితీరచయితగా కీర్తిపొందారు. తనకు మాచిరాజు దంపతుల స్మారక పురస్కారం రావడంపట్ల దాసరి హర్షం వ్యక్తం చేసారు. మాచిరాజు బాలసాహిత్యపీఠం,తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో బాలసాహితీవేత్తలకు సత్కార ం జరిగింది. 'మాచిరాజు సీతారామయ్య-రత్నకుమారి దంపతుల స్మారక బాలసాహిత్య పురస్కారం' ప్రదానం చేసారు. (1)'చందమామ'లో అత్యధికంగా 750కథలు వ్రాసిన 'వసుంధర' దంపతులకు,(2)కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డా.దాసరి వెంకటరమణలకు ఈ స్మారక పురస్కారాలను(రూ. 6వేలు నగదు)ప్రదానం చేసారు. డా.రేవూరు అనంత పద్మనాభరావు(రిటైర్డ్ డైరెక్టర్ జనరల్,దూరదర్శన్) ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. చొక్కాపు వెంకటరమణ సభకు అధ్యక్షత వహించారు. బాలసాహితీ వేత్తలు-వక్కలంక కిషోర్,బీవీఎస్ఆర్ఎస్ శర్మ,సీఎస్రాంబాబు అతిథులుగా హాజరయ్యారు. మాచిరాజు సాహిత్యపీఠం వ్యవస్థాపకులు మాచిరాజు కామేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పైడిమర్రి రామకృష్ణ పాల్గొన్నారు. ఆకెళ్ళ వెంకటసుబ్బలక్ష్మి,సమ్మెట ఉమాదేవి,డా.అమరవాది నీరజ,జొన్నలగడ్డ శ్యామల, యలవర్తి అనురాధ, రాజశేఖర్ రాజు, జొన్నలగడ్డ నారాయణమూర్తి, జొన్నలగడ్డ రామారావు, సంగనభట్ల చినరామకృష్ణయ్య,జొన్నలగడ్డ మార్కండేయులు, ఉండ్రాళ్ళరాజేశం, కేవీకృష్ణారావు, చెన్నూరి సుదర్శన్, జక్కంపూడి ప్రసాద్(జేపీపబ్లికేషన్స్)-మొదలైన బాలసాహితీవేత్తలను ఆత్మీయంగా సత్కరించారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు కథలపోటీనిర్వహించి విజేతలైన బాలలకు బహుమతులను ప్రదానం చేసారు.

# హైదరాబాద్ బ్లాక్ హాక్స్ వాలీబాల్ జట్టు జెర్సీ ఆవిష్కరించిన సినీహీరో విజయదేవరకొండ



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో హైదరాబాద్ బ్లాక్ హాక్స్ వాలీబాల్ జట్టు జెర్సీని సినీహీరో విజయ్ దేవరకొండ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మ్యాచ్ను వీక్షించారు. అనంతరం విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బ్లాక్ హాక్ ప్రిన్సిపల్ ఓనర్ అభిషేక్ రెడ్డి, టీం హెడ్ కోచ్ జోరన్ కెడాసిక్ తదితరులు పాల్గొన్నారు.



# బాలికా సాధికారత..పరుగుతో చేయూత

**▶▶ ఉత్సాహంగా సాగిన సేవా భారతి రన్ ఫర్ గర్ల్ చైల్డ్ 202 ▶▶ బాలికల అభ్యున్నతకి చేస్తున్న కృషి ప్రశంసించిన తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : సేవా భారతి తెలంగాణ అద్వర్యంలో బాలికల సాధికారత, కిషోరి వికాస్ కార్యక్రమం గురించి అవగాహన కల్పించడానికి రన్ ఫర్ గర్ల్ చైల్డ్ 21/10/5 కె రన్ 8వ ఎడిషన్ గచ్చిబౌలి లో ఆదివారం ఉత్సాహంగా జరిగింది. ఈ రన్ ను స్టేడియంలో తెలంగాణ గవర్నర్, పాండిచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ జండా ఊపి ప్రారంభిచారు. గవర్నర్ తో పాటు ఫ్రీడమ్ ఆయిల్ మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ చంద్ర శేఖర రెడ్డి, గ్లోబల్‌డేటా మేనేజింగ్ డైరెక్టర్, ఇండియన్ ఆపరేషన్స్ హెడ్ రాహుల్ భాటియా కూడా ఉన్నారు.

ఈ సందర్భందా గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ మాట్లాడుతూ సమాజంలోని అభాగ్యుల వర్గాల అభ్యున్నతి కోసం సేవా భారతి తెలంగాణ చేస్తున్న కృఎషిని ఆమె ప్రశంసించారు. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలో ఆడపిల్లల సాధికారత కోసం ఉద్దేశించిన కార్యక్రమాల ప్రాముఖ్యతక గురించి కొనియాడారు. ఇప్పటికే సేవా భారతి 10,000 మంది బాలికల జీవితాలను ప్రభావితం చేసిందని, 2030 నాటికి 100,000 మంది బాలికలను లక్ష్యంతో చేరుకోవాలని డాక్టర్ సౌందరరాజన్ పిలువునిచ్చారు.5, 10, 21 కిలోమీటర్ల, మేర మూడు విభాగాల్లో కొనసాగిన ఈ రన్ లో కార్పొరేట్‌లు, వారి కుటుంబాలు, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు,విద్యార్థుల పది వేలకు పైగా పాలుపంచుకున్నారు. గచ్చి బౌలి స్టేడియం నుండి ప్రారంభమై రన్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ వరకు 5 కిలోమీటర్లు కొనసాగగా, సెంట్రల్ యూనివర్శిటీ మీదుగా 10 కిలోమీటర్లు, 21 కిలోమీటర్ల రన్ తిరిగి స్టేడియానికి చేరుకుంది.సేవా భారతి తెలంగాణ ప్రెసిడెంట్ దుర్గా రెడ్డి మాట్లాడుతూ ఇన్ఫోసిస్, జెఈపి, పాల్ రెడ్డి,బీడీఎల్, సినిప్సిస్, హెల్త్ ఎడ్జ్, టెక్వేదిక, నార్తర్న్ టూల్ + ఎక్విప్‌మెంట్, స్వాష్‌బిఐ, హ్యాపీ హైదరాబాద్, హైదరాబాద్ సైక్లింగ్ రివల్యూషన్, సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్, హెచ్‌సియు, రన్‌ఫిట్ ప్రో, ఫీవర్ ఎఫ్ఎమ్, రేడియో మిర్చి, రేడియో సిటీ, ఐబ్రిడ్జ్ డిజిటల్, సుమన్ టీవీ, రెబాలాంజ్, నేషనలిస్ట్ టీవీ హబ్, నిజాం సేవా ఇంటర్నేషనల్ సేవా భారతికి మద్దతునిచ్చాయన్నారు.ఈ రన్ వేదికలో సేవా భారతి తెలంగాణ జనరల్ సెక్రటరీ రామ్ మూర్తి, కోశాధికారి సుబ్రహ్మణ్యం, సోషల్ సెక్టార్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్:నాగోల్ డివిజన్ పరిధిలోని బండ్లగూడా లలిత నగర్ కు చెందిన లావణ్య వెన్నుముక్క సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో కుటుంబసభ్యులు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాభై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ.పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఎల్.బి.నగర్ నియోజకవర్గ సమగ్ర అభివృఎద్ధి కోసం పనిచేస్తాను అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో నాగోల్,హస్తినవురం డివిజన్ల అధ్యక్షులు చిరంజీవి,సత్యం చారి లు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఆమ్ ఆద్మీ పార్టీ బలమైన రాజకీయ శక్తిగా ఎదగాలి

**- ఆమ్ ఆద్మీ పార్టీ నూతన తెలంగాణ ఇంచార్జ్, ఎమ్మెల్యే దిలీప్ పాండే**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దేశమంతటా వేగంగా విస్తరిస్తున్న ఆమ్ ఆద్మీ పార్టీ అంతే వేగంగా తెలంగాణ రాష్ట్రంలో పార్టీ నిర్మాణం, విస్తరణ కోసం ఆప్ నేతలు తమ దృఎష్టిని కేంద్రీకరించి పని చేస్తూ తెలంగాణాలో ఆప్ ఒక బలమైన రాజకీయ శక్తిగా ఎదిగేందుకు కృఎషి చేయాలనీ ఆమ్ ఆద్మీ పార్టీ నూతన తెలంగాణ ఇంచార్జ్, ఎమ్మెల్యే దిలీప్ పాండే కోరారు. ఢిల్లీలోని ఆప్ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆప్ నూతన తెలంగాణ ఇంచార్జ్, ఎమ్మెల్యే దిలీప్ పాండే ను ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్ లు కలసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ లో ఉన్న ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్తు కార్యక్రమాలపై పై వారు చేర్చించారు. ఆప్ తెలంగాణ కమిటీ సంస్థాగత కార్యకలాపాలు మరియు ఆందోళన కార్యక్రమాల గురించి అతనికి డాక్టర్ దిడ్డి సుధాకర్, బుర్ర రాము గౌడ్ లు వివరించారు. దిలీప్ పాండే మాట్లాడుతూ ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ యొక్క 'ప్రజల ఆధారిత' ఆందోళన కార్యక్రమాలను ప్రశంసించారు. తెలంగాణాలో ఆప్ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. పార్లమెంటు, అసెంబ్లీలకు పోటీ చేయడానికి ముందు స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిచి ఉండాలని, వార్డులు, సర్పంచులు, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, కార్పొరేషన్లు ఇటువంటి వాటిని గెలిస్తేనే అరవింద్ కేజ్రీవాల్ కు, కేంద్ర నాయకత్వానికి




తెలంగాణ ఆప్ మీద నమ్మకం కుదురుతుందని అందువల్ల వాటి మీద ద్రుష్టి పెట్టాలని కోరారు. తెలంగాణాలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ఉద్యోగాలు, రైతు రుణాలపై ప్రజలకు చేసిన వాగ్దానాలపై మన గళం వినిపించాలని, అమలుకాని హామీలపై ఉద్యమించాలని, తాను త్వరలో తెలంగాణ రాష్ట్రానికి వస్తానని అంతకుముందు జూమ్ ద్వారా అందరితో మాట్లాడతానని దిలీప్ పాండే అన్నారు.

# కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



నాచారం, మేజర్‌న్యూస్ :కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే. మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్‌గా 2వ సారి ఎన్నికై మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మాల్లాపూర్ వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డిని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతు ఎనిమిది సంవత్సరాలు కార్పొరేటర్‌గా డివిజన్ పరిధిలో ఎన్నో ప్రధాన సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. మరో రెండు సంవత్సరాల కాలంలో డివిజన్‌లోని అన్ని సమస్యలను పరిష్కరించి ఆదర్శ డివిజన్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. కార్పొరేటర్‌గా ఎనిమిది సంవత్సరాలు తనకు సహాయ సహకారాలు అందించిన ప్రజలకు, నాయకులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నెమలి రవీకుమార్, పి.ఆర్ ప్రవీణ్, శైలేష్‌రెడ్డి, మల్లేష్ , ధర్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత : శివ ప్రసాద్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపించుకోవడం కోసం ప్రతి ఒక్కరి బాధ్యత అని దర్శి నియోజకవర్గ వైయస్సార్ పి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్సిపి ఐటీ వింగ్ అధ్యక్షుడు సునీల్ రెడ్డిలు అన్నారు. కేపిహెచ్బి కాలనీ కమ్యూనిటీ హాల్లో వైఎస్ఆర్సిపి ఐటి వింగ్ ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గ ప్రజలకు బూచేపల్లి వారి ఆత్మీయ సమావేశం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి ఐటీ వింగ్ ప్రెసిడెంట్ సునీల్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా కేపిహెచ్బి టెంపుల్ బస్టాప్ వద్ద ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, వంగవీటి రంగా విగ్రహానికి పూల మాలలు వేసి వారికి నివాళులు అర్పించారు. అనంతరం భారీ బైక్ ర్యాలీగా కమ్యూనిటీ హాల్ కి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు యువత మాట్లాడుతూ రాష్ట్రంలో కోవిడ్ సమయంలో జగన్ మోహన్ రెడ్డి చేసిన కార్యక్రమాలు మొత్తం దేశం చూసింది అని అన్నారు. చాలా మంది యువతకు రాజశేఖర్ రెడ్డి ప్రవేశ పెట్టిన ఫీజ్ రీయంబర్స్ మెంట్ కార్యక్రమాలు కానీ

**విద్యారంగంలో సీఎం వైఎస్ జగన్ విప్లవాత్మక సంస్కరణలు సునీల్ రెడ్డి**




ఇప్పుడు జగన్ ప్రవేశ పెట్టిన నాడు – నేడు కార్యక్రమాలు కానీ పేద మధ్య తరగతి వారి అభివృఎద్ధికి ఎంతో ఉపయోగపడ్డాయని వారు అన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నాయకుడు దర్శి నియోజకవర్గం అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాడు – నేడు, పారిశ్రామిక క్లస్టర్ లు కానీ రామాయం పోర్టు కానీ పేదలకు ఎటువంటి దళారులు లేకుండా వారి అకౌంట్లలో మనీ ట్రాన్స్ఫర్ చేయడం కానీ తెలుగు దేశం పార్టీ వారికి కానీ చంద్రబాబు కి కానీ కనపడటం లేదా అని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో జగనన్న కరోనా లాంటి కష్టం కాలంలో చేసిన మంచి పనుల దగ్గరి నుండి వాలంటీర్ వ్యవస్థ ద్వారా జరుగుతున్న పనులు గురించీ వివరించారు. విద్యా వ్యవస్థలో తెచ్చిన మార్పులు కానీ ప్రతి ఒక్కటి అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. టీడీపీ తప్పుడు ప్రచారాలు చేస్తోంది అనీ మండిపడ్డారు. మనం చేసిన మంచి పనులు ఇంకా ప్రతి ఒక్కరికీ తెలియజేయాల్సిన అవసరం ఉందనీ అన్నారు. ఆ బాధ్యత ఐటీ నిపుణులు , వైఎస్సార్సీపీ అభిమానులు తీసుకోవాలని ఆయన కోరారు.

# యాదమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ నేతలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంకటగిరిలో ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన నీరుడు యాదమ్మ కుటుంబ సభ్యులను బీజేపీ నేతలు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా యాదమ్మ కుమారుడు నీరుడు రవి (టిల్లు రవి) (స్థానిక బీజేపీ కార్యకర్త), ఇంకా వారి కుటుంబ సభ్యులను బీజేపీ నేతలు డాక్టర్ పద్మ వీరపనేని, నియోజకవర్గ సీనియర్ నాయకులు పులిరామ్, బడుగు సతీష్ తదితరులు పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

# నైతికతకు పెద్దపీట వేయాలి

● మార్పును ఆహ్వానించండి.. అదే విజయాన్ని తెచ్చిపెడుతుంది ● సివిల్స్ అభ్యర్థులకు రిటైర్డ్ ఐఏఎస్ అనిల్ స్వరూప్ సూచన ● కృష్ణ ప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీలో ఫెస్ట్





హైదరాబాద్, మేజర్ న్యూస్: ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్, ఐఆర్ఎస్ లాంటి వివిధ అఖిలభారత సర్వీసులలో ఉండే అధికారులు నైతికతకు బద్ధులై ఉండాలని, ప్రజా ప్రయోజనాలే పరమావధిగా వారు పనిచేసి దేశానికి అత్యున్నత సేవలు అందించాలని రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అనిల్ స్వరూప్ సూచించారు. కృష్ణ ప్రదీప్ ట్వంటీఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీలో రెండురోజుల కాలేజి ఫెస్టుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దైనందిన ఉద్యోగ జీవితంలో ఉన్నతాధికారులకు అనేక సందిగ్ధతలు ఎదురవుతాయని, అలాంటి సందర్భాల్లో ప్రజలకు ఏది అత్యున్నత ప్రయోజనం కలిగిస్తుందో ఆ నిర్ణయాన్ని మాత్రమేతీసుకోవాలని ఆయన సూచించారు. ఉన్నత స్థానంలో ఉన్నప్పుడు రాజకీయపరమైన ఒత్తిళ్లు కూడా చాలా ఎదురవుతుంటాయని, వాటిని సమర్థంగా ఎదుర్కోవడంలోనే అధికారుల చాకచక్యం అంతా నిరూపితం అవుతుందని అనిల్ స్వరూప్ అన్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వశాఖలో కార్యదర్శిగా పనిచేసినప్పుడు తనకు ఎదురైన వివిధ అనుభవాలను ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారాల్సిన విషయం మీకు నచ్చడం మొదలైతే, మీరు మారడానికి ప్రయత్నిస్తారు. మార్పును ఆహ్వానించండి. అదే మీకు విజయాలను తెచ్చి పెడుతుంది. నేను ఉదయం ఆలస్యంగా లేచేవాడిని. న్యాయవాద విద్యలో కొన్ని అర్థమయ్యేవి కావు. నా మిత్రుడు కొంత తెల్లవారుజామునే లేవాలని చెప్పాడు. అప్పుడు క్రికెట్ కామెంట్రీ అంటే నాకు ఇష్టం. అది తెల్లవారుజామునే వచ్చేది. అది వినడానికి నేను తెల్లవారుజామునే లేచేవాడిని. 25 రోజుల పాటు నేను ఉదయం 5.30కి లేవడం మొదలుపెట్టాను. ఇప్పుడు కూడా ఉదయం 6 గంటలకే లేస్తున్నాను. అబ్బాయిలు ఉదయమే లేవాలంటే, మిమ్మల్ని 5 గంటలకే లేపే స్నేహితురాలిని ఒకరిని సిద్ధం చేసుకోండి. అమ్మాయిలైతే స్నేహితులను గుర్తించండి. ఇలా మీ అలవాట్లను మార్చుకునే మెథడాలజీ చూసుకోవాలి. సాయంత్రం ఏం చేస్తారు? పర్సనాలిటీ డెవలప్ చేసుకోవడానికి ఏం చేస్తారు? మంచి పుస్తకాలు చదవండి. వాటితో మీ వ్యక్తిత్వం బాగా మెరుగుపడుతుంది అని చెప్పారు. అకాడమీ వ్యవస్థాపక ఛైర్మన్ కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ, 2003లో స్థాపించిన తమ అకాడమీ ఇప్పుడు క్రమంగా న్యూఢిల్లీ, అశోక్నగర్, ఆర్టీసీ క్రాస్రోడ్స్, శంషాబాద్ లాంటి వివిధ శాఖలకు విస్తరించిందని, ఈ 21 ఏళ్ల ప్రస్థానంలో ఇప్పటివరకు సుమారు లక్ష మందికి పైగా విద్యార్థులకు యూపీఎస్సీతో పాటు గ్రూప్-1, గ్రూప్-2 లాంటి వివిధ పోటీ పరీక్షలకు సమగ్ర శిక్షణ అందించామని చెప్పారు. ఇది తమకెంతో గర్వకారణంగా ఉందని ఆయన తెలిపారు. చీఫ్ మెంటార్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ భవానీ శంకర్ మాట్లాడుతూ, సివిల్స్ సాధించాలనుకునే విద్యార్థులు ముందుగా ఒత్తిడిని పూర్తిగా దూరం చేసుకోవాలని సూచించారు. పిల్లలు ఎంత తెలివైనవారైనా, ఎంత సేపు కష్టపడి చదివినా, చివరి నిమిషంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించడం చాలా ముఖ్యమన్నారు. కేవలం సివిల్స్ ఒక్కటే కాకుండా ఇంకా క్లాట్, క్యాట్, ఎన్డీఏ, నిఫ్ట్, హోటల్ మేనేజ్మెంట్ లాంటి విభిన్న కెరీర్లు ఉంటాయని, వీటిలో తమకు నచ్చినది ఏంటో ఎంచుకుని దానిపై పూర్తిస్థాయిలో దృష్టి కేంద్రీకరిస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్పారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా, మేజర్ న్యూస్ ..మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ పరిధిలో గల వెంకటేశ్వరనగర్ షిరిడీ సాయిబాబా దేవాలయ 29వ వార్షికోత్సవ సందర్భంగా షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంఎస్ రెడ్డి లయన్స్ క్లబ్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు..మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ముఖ్య అతిథులను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు బేతి పాండు, సెక్రటరీ వసంతరావు, వీరభద్రరావు, శ్రీపతి, పివిజి.రాజారావు, నాదం చారి, తన్నీరు మాలద్రి, రమాదేవి, నాగయ్య, విఠల్, సురేష్ గౌడ్, భరత్ సింగ్, సుబ్బలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు జంపాల్ రెడ్డి, నవీన్ గౌడ్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కృష్ణ నగర్ కాలనీ అధ్యక్షులుగా కుట్ల నర్సింహ్మా యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక

### జనరల్ సెక్రటరీగా నాగిళ్ల వెంకటేష్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణ నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా కుట్ల నర్సింహ్మాయాదవ్ రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీలోనిలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో కాలనీ వాసులు నూతన కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కుట్ల నర్సింహ్మా యాదవ్, జనరల్ సెక్రటరీగా నాగిళ్ల వెంకటేష్, ట్రెజరర్గా ఇ. శ్రీనివాస్‌రెడ్డి, ఛీఫ్ అడ్వైజర్గా పి. అంజయ్య, సి. సత్యం, ఎస్ఎల్వీఎన్ ప్రసాద్, టి. భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా జి. ఉపేందర్‌రెడ్డి, వి. యాదగిరిరావు, జాయింట్ సెక్రటరీగా పి. అంజయ్యయాదవ్, కె. అశిష్‌రెడ్డి, పి. ప్రదీప్‌గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా బబ్లుపవర్, పి. రాజు పవర్, ఇ.సి మెంబర్స్‌గా ఎన్. నరేందర్, ఎ.కైలాస్, కె. లక్ష్మీనారాయణ, వి. కృష్ణారెడ్డి, టి. కిషోర్, ఎ. శశిధర్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు కుట్ల నర్సింహ్మాయాదవ్, నాగిళ్ల వెంకటేష్ లు మాట్లాడుతూ నూతన కమిటిపై నమ్మకంతో తమను గెలిపించినందుకు కాలనీ వాసులకు నిత్యం అందుబాటులో ఉంటు కాలనీ సమగ్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామన్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో కాలనీకి కావాల్సిన మౌళిక సదుపాయల కల్పన కోసం ముందుకు సాగుతామని పేర్కొన్నారు.

## రావు బాల సరస్వతికి ఘంటసాల పురస్కారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమా శోభనాల స్టూడియోస్ బ్యానర్‌లో తీసిన లక్ష్మమ్మ, కీలు గుర్రం సినిమాలకు ఘంటసాలను సంగీత దర్శకుడిగా తొలి పరిచయం చేయడం అదృష్టం అని ప్రముఖ సినీ నిర్మాత ఎన్. ఆర్. అనురాద దేవి అన్నారు. ఆదివారం ఘంటసాల స్వర్ణోత్సవ వర్ధంతి సందర్భంగా ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ఘంటసాల సంస్మరణలో భాగంగా ఆయన సమకాలీన, తొలి తెలుగు సినీ నేపథ్యగాయని రావు బాల సరస్వతి దేవిని ఘనంగా సత్కరించి జ్ఞాపిక ప్రశంసా పత్రం అందజేశారు. 95 సంవత్సరాల వయస్సు రీత్యా మణికొండలోని ఆమె నివాసంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న అనూరాధ దేవి మాట్లాడుతూ అమ్మ, రావు బాల సరస్వతి ఎంతో అన్యోన్య మైన స్నేహితులు అన్నారు. ఇద్దరు గాయకులే కాబట్టి ఎప్పుడు కలిసినా సంగీత చర్చలే జరిగేవని ఇద్దరూ పోటా పోటీగా పాడుతూ అందరిని ఆలరించే వారన్నారు. గాయకుడుగా రాణిస్తున్న ఘంటసాల లో గొప్ప సంగీత దర్శకుడుగా గుర్తించి సహకారం అందించామన్నారు. వరుసగా మా రెండు చిత్రాలకు ఆయనే బాణీలు సమకూర్చారు అన్నారు. ఆ తర్వాత ఆయన ఎన్నో గొప్ప చిత్రాలకు సంగీత దర్శకుడుగా పని చేసి గొప్ప ఖ్యాతిని ఆర్జించారన్నారు. ఘంటసాల స్వర్ణమయం అంటూ ప్రస్తుతించారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ దర్శకుడు చంద్ర మహేష్ మాట్లాడుతూ ఒక గొప్ప గాయనిని, విధూషిమణిని సత్కరించే అవకాశం రావడం పూర్వ జన్మ సుకృతం అన్నారు. ఈ సందర్భంగా ఘంటసాల గాన విశిష్టతను లాలిత్య, మధురిమలను, గమకాలను ఆయన గుర్తు చేసుకున్నారు. సినీ చరిత్ర కారిణి లక్ష్మిప్రియ మాట్లాడుతూ ఘంటసాల దన్యజీవి అంటూ ముఖ్యంగా భక్తి గీతాల ఆలాపనల్లో ఆయన పూర్తిగా లీనమై ప్రతి భావాన్ని హృద్యమంగ పలికించే వారన్నారు. మహా గాయకుడి స్వర్ణోత్సవ వర్ధంతి రోజున మరో సీనియర్ గాయనిని సత్కరించడం శోభాయమానంగా, ఔచిత్యంగా ఉందన్నారు. 95 ఏళ్ల వయస్సులోను బాలసరస్వతి దేవి తన పాటలను సభికుల కోరికపై పాడి ఆలరించారు. ఆకృతి సుధాక ర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వర్‌రావు, ఎన్.ఎస్.వి సూర్యారావు, సూర్య, బుచ్చిబాబుతో పాటు సంగీతాభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం ఎన్నికలకు సిద్ధం



అల్లాపూర్, మేజర్ న్యూస్ : కూకటపల్లి నియోజకవర్గం శ్రీ వివేకానంద నగర్ కాలనిలోని శ్రీ వివేకానంద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మాజీ అధ్యక్షులు పులిగోల శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన కమిటీ హాల్లో గత ఆరు సంవత్సరాలుగా ఎలక్షన్స్ నిర్వహించకుండా ఒకే అభ్యర్థి యునానమస్ గా ఉండడంతో ప్రజల్లో వ్యతిరేకత, సహనం కోల్పోయి కాలనీలో ఎలక్షన్ జరగాలని కోరడంతో మీటింగ్ నిర్వహించడం జరిగింది. అలాగే ప్రజల అభిప్రాయం తెలుసుకోవడం జరిగింది. అలాగే ఎన్నికల్లో పోటీ చేసే వారి పేర్లను నమోదు చేసుకోమనడం జరిగింది. ఈ ప్రతిపాదన కొరకు నలుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీలో మాజీ అధ్యక్షులు పులిగోల శ్రీనివాస్ యాదవ్, తుంగం శ్రీనివాస్, రామచంద్ర రెడ్డి, అప్పారావు కోర్టులో ఉన్నటువంటి కేసుని ఉపసంహరణ చేయించి ఎన్నికల నిర్వహించేలా బాధ్యత చేపట్టారు.



లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఛైర్మన్ మామిడాల మల్లేష్ సౌజన్యంతో నిరుపేద విద్యార్థులకు 1000 పరీక్ష ప్యాడ్లను ఆదివారం రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సాగబోయిన పాపారావు, అరె విజయ్ పాల్గొన్నారు... **మేజర్ న్యూస్ కాప్రా**

# రసిక జన సమూహాన్ని రంజింప చేసిన ఎమ్మెస్ సుబ్బలక్ష్మి నాటకం





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃతెలంగాణ రాష్ట్ర రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య వారి నిర్వహణలో తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో కళా విపంచి సాంస్కృతిక సంస్థ వారి ఆధ్వర్యంలో ఎంతో సంగీతాభిమానుల సమక్షంలో ఫిబ్రవరి 10 వ తేదీన శనివారం సాయంత్రం 6.30 గంటలకు ఎన్జీఓస్‌కాలనీ లోని శ్రీ చంద్ర కళా వేదికపై ఎమ్మెస్ సుబ్బలక్ష్మి నాటక ప్రథమ ప్రదర్శన జరిగింది. ఎంతో శోధించి, పరిశోధించి ఎన్నో ప్రయాసను కూర్చి బాస్కరుని సత్య జగదీష్, సుస్వరాల లక్ష్మి, సంగీత సామ్రాజ్ఞి, భారత రత్న ఎమ్మెస్ సుబ్బలక్ష్మి పై నాటకం రచించి దర్శకత్వం చేయడం ఒక ఎత్తైతే, శ్రీ సాయి సంతోషి నాట్యమండలి స్టేషన్ ఘన్‌పూర్ సురభి కళాకారులు ఆయా పాత్రలలో పరకాయ ప్రవేశం చేసి నటించ డం మరో ఎత్తు. సుబ్బలక్ష్మిజీవితంలోని ముఖ్య ఘట్టాలను సమయోచితంగా, సందర్భాను సారం గా క్రోడీకరించి అద్భుతమైన రచనాపరిమతో అత్యద్భుతమైన దర్శకత్వ ప్రతిభతో భాస్కరుని సత్య జగదీష్ నాటకాన్ని రక్తి కట్టించి, అందరి అభిమానాన్ని చూడగొన్నారు. కేవలం వారం రోజులు రహార్సల్ చేసి నేర్చుకున్న నాటకాన్ని సురభి కళాకారులు ప్రదర్శించిన తీరు ఎంతైనా శ్లాఘనీ యం. ప్రతి సన్నివేశాన్ని ఆస్వాదించిన ప్రేక్షకులు తమ కరతాళ ధ్వనులతో అభినందనలు తెలియ జేశారు. ఆఖరి దృశ్యం చూసి కంటి తడిబెట్టారు. నాటకానంతరం జరిగిన సభా కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, రంగస్థల కళాకారుల అభిమాన సమాఖ్య అధ్యక్షులు పంపన వెంకటేశ్వ ర్‌రావు, కళా మాస పత్రిక సంపాదకులు డాక్టర్ మహమ్మద్ రఫీ, కళా విపంచి అధ్యక్షులు బొప్పన నరసింహారావు, కో ఆర్డినేటర్ సిహెచ్.వి.ఆర్.కె మూర్తి, బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ మంగపతిరావు, ఇతర ప్రముఖులు పాల్గొని రచయిత – దర్శకుడు, కళాకారులను నిర్వాహకులు అభినందించారు. కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కళాకారులకు 10 వేల రూపాయల విరాళం అందజేసి తన సేవా తత్పరతను చాటుకున్నారు. కార్యక్రమానికి సహకరించిన దాత లకు నిర్వాహకులు చిరు సత్కారం గావించారు.

## సామాజిక సేవకులు డా. వీర బోగ వసంత రాయలుకు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు

### అవార్డు అందజేసిన హై కోర్టు జడ్జి ఇ.వి వేణుగోపాల్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃసమాజ హితం కోరుత తన వంతు సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ వైద్యులు డా. వీర బోగ వసంత రాయలు ప్రజాప్రతికి విశ్వగరు వరల్డ్స్ రికార్డ్స్ అవార్డు దక్కింది. వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సామాజిక సేవకుల సేవలను గుర్తించి ఆరాధన టీవి న్యూస్ ప్రజెంటర్స్ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో భాగంగా టూరిజం ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో సామాజిక సేవకులు, ప్రముఖ వైద్యులు డా. వీర బోగ వసంత రాయలుకు విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ అవార్డు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న హై కోర్టు జడ్జి ఇ.వి. వేణుగోపాల్ చేతుల మీదుగా డా. వసంత రాయలు ప్రజాప్రతికి అవార్డు అందజేశారు. సమాజ హతం కోరుతు వసంత రాయలు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో హర్షణీయమని భవిష్యత్తులో తన సేవలను మరింత విస్త్రతం చేయాలని ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు సూచించారు. వైద్యునిగా, సామాజిక సేవకునిగా తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి తనను విశ్వగురు వరల్డ్స్ రికార్డ్సు అవార్డు అందజేయడం సంతోషంగా ఉందని, పెద్దల స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించే విధంగా ముందుకు సాగుతానని, నిరంతరం ఎల్బీనగర్ ప్రజల హితం కోసం పని చేస్తానని ఈ సందర్భంగా డా. వీర బోగ వసంత రాయలు పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి అవార్డును ప్రధానం చేసిన విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ వారికి వసంత రాయలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయం : కె.పి.విశాల్ గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటోన్న ప్రజల కోసం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కె.పి.విశాల్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలో, శివాత్మిక క్లినిక్ లాబరేటరీ అండ్ ఫార్మసీ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయగా, వారి యొక్క ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి, ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ గ్రామస్తులు, చుట్టుపక్కల కాలనీ, బస్తీ వాసులు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన శివాత్మిక క్లినిక్ లాబరేటరీ అండ్ ఫార్మసీ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో శివాత్మిక క్లినిక్ మేనేజింగ్ డైరెక్టర్, చిల్డ్రన్స్ స్పెషలిస్టై డాక్టర్ వెంకట రమణ, డాక్టర్ సోమ చంద్రశేఖర్, డాక్టర్ మాధురి సోమ, డాక్టర్ హిమబిందు, డాక్టర్ సోమ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## వైద్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించాలి : మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆరోగ్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తించినప్పుడే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ప్రగతి నగర్ జేఎన్టియూ రోడ్ నెక్సా షోరూం ఎదురుగా నూతనంగా నిర్మించిన ప్రసాద్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవ వేడుకలో మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ అతిథులు ప్రసాద్ హాస్పిటల్స్ యాజమాన్య వైద్య బృ ఎందానికి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ లో పేరుగాంచిన ప్రసాద్ హాస్పిటల్స్ మన ప్రగతి నగర్ రోడ్ లో నిర్మించడం చాలా సంతోషమని అన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలకు మంచి వైద్యాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి,సీనియర్ నాయకులు రవికాంత్, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తలారి సాయి ముదిరాజ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, రాము, అజయ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుభ్రత



బోరబండ, మేజర్ న్యూస్ : హైదరాబాద్ బోరబండ మోతి నగర్ లో ఉన్నటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మరియు పార్క్ ను గత తొమ్మిది సంఎటత్సరాల రెండు నెలల రెండో ఆదివారం అంబేద్కర్ విగ్రహనికి శుభ్రం చేసి ఈ ఆదివారం పూలమాల కార్య్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బొట్టు శివన్న, శేఖర్ అన్న లక్ష్మణ మూర్తి, రాజు, హనుభీమంతరావు, లక్ష్మణ్ గైక్వాడ్, గోపాస్ దశరథ్ బోరబండ డివిజన్ జనరల్ సెక్రటరీ పాల్గున్నారు.

## వెంగళరావునగర్ రాజరాజేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే మాగంటి ప్రత్యేక పూజలు



వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: వెంగళరావునగర్‌లోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో ఆదివారం జరిగిన పూజా కార్యక్రమాలకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్, పార్టీ నాయకులు అంబటి రామకృష్ణ, నర్సింగ్‌రావు, వేణుగోపాల్, పవన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. .,




మేజర్ న్యూస్, కాప్రా.. మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ లోని కృాఎష్ణనగర్ లో లయన్ ఆఫ్ జూడ మార్షల్ ఆర్ట్స ఆర్గనైజేషన్ ఇంటర్నేషల్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్, బహుమతి ప్రధాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు హాజరయ్యారు. విద్యార్థుల కరాటే ప్రదర్శన తిలకించిన వారు బాలికల ఆత్మరక్షణ కోసం వారు చేసిన ప్రదర్శనకు బాలికలను ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స లో క్రీడాకారులు అందరూ సక్సెస్ ఫుల్ గా నేర్చుకోని వాటిలో రాణించాలని అన్నారు. ఆరోగ్యం కోసం, వ్యక్తిగత రక్షణ, శరీర దృాఎఢత్వం కోసం మార్షల్ ఆర్ట్స నేర్చుకోవాలి అన్నారు. ఎమ్మెల్యే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల కు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ ఆఫ్ జూడ నిర్వాహకులు ప్రశాంత్ కుమార్ తో స్టూడెంట్స్ , కాలనీ అధ్యక్షులు సుఖేందర్ రెడ్డి, సెక్రటరీ మల్లారెడ్డి, స్థానిక నాయకులు పల్లె శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గుమ్మడి జంపాల్ రెడ్డి, సాయి కుమార్, నవీన్ గౌడ్, కుమార్, బ్రహ్మచారి, అంజయ్య గౌడ్, బాలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

## మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి





నిజాంపేట్ మేజర్ న్యూస్ : పాఠశాలల్లో విద్యార్థులకు అంకిత భావం, క్రమశిక్షణతో కూడిన విద్యను విద్యార్థులకు అందించాలని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి కోరారు. ఆదివారం మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కౌసల్య కాలనీలో సిద్ధి వినాయక మండపం ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాపీ ఫీట్ క్రియేటింగ్ హ్యాపీ హార్ట్స్ ప్లే స్కూల్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అతిథులు స్కూల్ డైరెక్టర్ కే. పద్మావతి, ప్రిన్సిపల్ సౌజన్య రెడ్డి, ఉపాధ్యాయ బృందానికి, సిబ్బందికి అభినందనలు తెలియజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహ్లాదభరితమైన వాతావర ణంలో పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సురేష్ రెడ్డి, బీసీ సెల్ వైస్ ప్రెసిడెంట్ తలారి సాయి ముదిరాజ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, రాము, అజయ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు బహుమతులు



నాచారం, మేజర్‌న్యూస్ : మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే. మీర్‌పేట్–హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్ లయన్ ఆఫ్ జూడ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కరాటే ప్రదర్శన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతు ఆత్మ రక్షణ కోసం కరాటే ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆరోగ్యం, వ్యక్తిగత రక్షణ, శరీర దృఢత్వం కోసం మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని తెలిపారు. ముఖ్య అతిథులను లయన్ ఆఫ్ జూడ మార్షల్ ఆర్ట్స్ ఆర్గనైజేషన్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు ఆర్. ప్రశాంత్ మెల్చి జెడెక్ ఎనొక్ ఎలిజా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్ ఆఫ్ జూడ నిర్వాహకులు ప్రశాంత్‌కుమార్, కాలనీ అధ్యక్షులు సుఖేందర్‌రెడ్డి, కార్యదర్శి మల్లారెడ్డి, స్థానిక నాయకులు పల్లె శ్రీనివాస్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, గుమ్మడి జంపాల్‌రెడ్డి, సాయికుమార్, నవీన్‌గౌడ్, బ్రహ్మచారి, అంజయ్యగౌడ్, బాలయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఎంతో ఉపయోగకరం కమ్యూనిటీ హాల్ : ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీలక్ష్మీ నగర్ కాలనీ లో రూ.30 లక్షలతో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ను ఆదివారం స్థానిక కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిలుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కమ్యూనిటీ హాల్ ఏర్పాటుతో స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, శుభకార్యాలకు, పండగలకు కమ్యూనిటీ హాల్ తోడ్పడుతుందన్నారు. నియోజకవర్గంలోని ప్రతి కాలని, ప్రతి బస్తీలో మెరుగైన సేవలందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలక్ష్మీ నగర్ కాలనీ వాసులు బాలు చౌదరి, శ్రీధర్, రామిరెడ్డి,నరేష్ ,సాంబయ్యా, నరేంద్ర, శ్రీనివాస్ , రత్నాకిషోర్, నాయుడు, రాణి, జయలక్ష్మి, రాజేశ్వరి, కల్యాణి, మాధవి, భారతి, సత్యనారాయణ,హరి, మణయ్యా, లక్ష్మి నారాయణ, అమలేష్ రావు,మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే లక్ష్యం : ఎమ్మెల్యే కేపీ వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరం తరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద పేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు ఎమ్మెల్యే కేపీ వివేకానందని కలిసి ఆహ్వాన పత్రికలు అందజేసారు. మరికొందరు సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తిచేస్తూ నూతనంగా చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

# 2 బాలలపుస్తకాలు ఆవిష్కరణ

## కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి రాసిన బాలల పుస్తకాలు



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ :1 .బంతిపూలు, 2.బహుమతి– ఆవిష్కరణ రవీంద్రభారతిలో జరిగింది .15 యేళ్లుగా బాలసాహిత్యరచనలో ఉన్నారు ఈ రచయిత. ఇప్పటివరకు 7పుస్తకాలను వెలువరించారు. తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో 3పుస్తకాలు వచ్చాయి కవిత్వం పుస్తకాలు ఇవి. నల్గొండ జిల్లాపరిధిలోని చండూరులో ఇంగ్లీషు ఉపాధ్యాయునిగాప్రభుత్వపాఠశాలలో బాధ్యతలు నిర్వహిస్తున్నారు.కవితాదోస్తానా–సంస్థను కూడా వీరు నిర్వహిస్తు న్నారు.డా.రేవూరి అనంతపద్మనాభరావు,చొక్కాపు వెంకటరమణ,వక్కలంక కిషోర్,శర్మ, రాంబాబు,మాచిరాజు కామేశ్వరరావు,పైడమర్రిరామకృష్ణ ఈ సభలోపాల్గొన్నారు

# క్రికెట్ అకాడమి కార్యక్రమంలో ముజీబ్‌హుస్సేనీ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఎం.ఎస్.కె. ప్రసాద్ వరల్డ్ వన్ ఇంటర్నేషనల్ క్రికెట్ అకాడమి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టి.ఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు,ఉద్యమకారుడు,సేవారత్న గ్రహీత డా. ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. ముజీబ్‌హుస్సేనీ మీడియాతో మాట్లాడుతూ యుక్త వయస్సులో తాను క్రికెట్ ఆటల పోటీల్లో ఎంతో ఉత్సాహంతో పాల్గొనేవాడినని,తనకు క్రికెట్ ఆట అంటే ఎంతో ఇష్టమని ఆయన చెప్పారు. తాను మంచి బ్యాట్స్‌మేన్‌గా ఉంటూ తమ జట్టులో ఎంతో పేరు సంపాదించుకున్నానని తన పాత జా పకాలను నెమరువేసుకున్నారు. ఏం.ఎస్.కె. ప్రసాద్ ఆధ్వర్యంలో క్రికెట్ ఆటలు నేర్చుకుంటున్న యువకులకు రానున్న రోజుల్లో వారికి మంచి భవిష్యత్తు లభిస్తుందన్నారు. ఇటు రాష్ట్రానికి,అటు భార తదేశానికి మంచి పేరు,ప్రతిష్టలు తీసుకురావాలని ఆయన అశాభావంను వ్యక్తం చేశారు. తనను ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆహ్వానించినందుకు ఎం. ఎస్.కె. ప్రసాద్ గారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి ని కుటుంబ సభ్యులతో దర్శించుకున్న యూసఫ్ గూడ బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మణ్ రెడ్డి.

**మేజర్ న్యూస్/ జుబ్లీహిల్స్**

సూర్య

సబ్-ఎడిటర్స్ కావలెను

'సూర్య' దినపత్రిక హెడ్ ఆఫీస్‌లో పని చేయుటకు

సబ్-ఎడిటర్స్ మరియు పేజ్ డిజైనర్స్ కావలెను

సంప్రదించవలసిన ఫోన్ నెం.

9494662279

మేనేజర్ - హెచ్ఆర్

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ప్రజలను ఇబ్బంది పెడితే ఉపేక్షించం



సనత్‌నగర్, మేజర్‌న్యూస్ : ప్రజలను ఇబ్బందులకు గురి చేసేవారు ఎవరైనా ఉపేక్షించబొమని, వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బన్సీలాల్ పేట డివిజన్ లోని నగర్ డబుల్ బెడ్ రూమ్ పరిసరాలలో రాత్రవేళల్లో ఇతర ప్రాంతాలకు చెందిన కొందరు వ్యక్తులు మద్యంగంజాయి సేవిస్తూ తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇటీవల స్థానిక ప్రజలు కు పిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఆయన ఆదివారం పోలీసు, ట్రాపిక్ పోలీసు అధికారులతో కలిసి నగర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిసరాలలో పర్యటించారు. ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు వాహనాలలో తమ బస్తీకి వచ్చి ఇక్కడే మద్య సేవించడం, గంజాయి తాగుతూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విన్నవించారు. ఆకతాయిల కారణంగా ఇండ్లలో నుండి బయటకు రావాలంటేనే మహిళలు భయపడాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేమిటని ప్రశ్నించే వారి పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా వివిధ రకాల వాహనాలను తీసుకొచ్చి బస్తీలోని రోడ్లపై ఉంచుతున్న కారణంగా రాకపోకలకు కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు. స్పందించిన శ్రీనివాస్ యాదవ్ ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గాంధీ నగర్ రవి కుమార్ ను ఆదేశించారు. రాతవ్రేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని, వెంటనే బస్తీలో ఉన్న వాహనాలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బస్తీలో ఎవరైనా మద్యం సేవిస్తూ ఇబ్బందులకు గురి చేస్తే వెంటనే పోలీసులకు పిర్యాదు చేయాలని బస్తీవాసులకు చెప్పారు. ఆయన వెంట కార్పొరేటర్ కుర్మ హేమలత, బస్తీ అద్యక్షులు నర్సింగరావు, నాయకులు ప్రేమ్ కుమార్, లక్ష్మీపతి, అరుణ్ గౌడ్, కుమార్ యాదవ్, అబ్బాస్ సంపత్, భీంరావ్, లక్ష్మణ్, స్వామీ దాస్, నర్సింహ, తదితరులు ఉన్నారు.



**నేతకు పరామర్శ ..** బన్సీలాల్ పేట డివిజన్ కు చెందిన నాయకుడు సురేష్ ను మాజీమంత్రి, సనత్ నగర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ పరామర్శించారు. నగర్ కు చెందిన సురేష్ మాతృాఎమూర్తి రాజమణి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ యాదవ్ ఆదివారం నగర్ లోని వారి నివాసానికి వెళ్ళి సురేష్ ను, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగడ సానుభూతిని తెలిపారు.

# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి : శంభీపూర్ క్రిష్ణ





దుందిగల్ మేజర్ న్యూస్ : నగరవాసులకు సరికొత్త రుచులు, మెరుగైన సేవలు అందించాలని, స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని శంభీపూర్ క్రిష్ణపేర్కొన్నారు. ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మునిసిపాలిటీ మల్లంపేట్ మెయిన్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన తుల్జా భవాని టిఫిన్ సెంటర్ ను స్థానిక కౌన్సిలర్ అర్కల అనంత స్వామి ముదిరాజ్ తో కలిసి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాన్యతమైన ఆహారాన్ని అందించాలని యజమానులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు ప్రెసిడెంట్ రమేష్ ముదిరాజ్, మాజీ వార్డు సభ్యులు నరసింహ, నాయకులు హరీష్ మరియు నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.వి.వై, ఎన్.వై.ఎస్ యాదవ్ జెడ్‌పిహెచ్‌ఎస్ హయత్‌నగర్‌లో రాష్ట్ర స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్

## విజేతలకు అభినందనలు తెలిపిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ వేదిక, విధ్యాభిమాని నక్క శ్రీనివాస్‌యాదవ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ వేదిక రాష్ట్ర శాఖ ఆధ్యంలో ఎన్.వి.వై, ఎన్.వై.ఎస్ యాదవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హయత్‌నగర్‌లో 10 వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్ ను పాఠశాల లోని ఎస్‌విఎస్ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్ట్‌లో రంగారెడ్డి జిల్లా డి.ఇ.ఓ సుశీందర్‌రావు, ఫోరం రాష్ట్ర అధ్యక్షులు పాపారావు, ప్రధాన కార్యదర్శి రథంగపాణిరెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీ మతి నక్క వెంకటస్వామి యాదవ్, నక్క యాదగిరి స్వామి యాదవ్ హయత్‌నగర్ ప్రధానోపాధ్యాయులు పి. ఇందిర, శ్రీ మతి నక్క బాగమ్మ యాదవ్, నక్కయాదగిరి స్వామి యాదవ్ సాహెబ్‌నగర్ ప్రధానోపాధ్యాయులు దినేష్, శ్రీ మతి నక్క వెంకటమ్మ యాదవ్, నక్క యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ చైర్మన్, విద్యాభిమాని నక్క ్రీనివాస్‌యాదవ్ రంగారెడి జిల్లా తఫోరం అధ్యక్షులు పొనగంటి మహిపాల్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన టాలెంట్ టెస్ట్‌లో తెలుగు మీడియం విద్యార్థులు 143 మంది, ప్రైవేట విద్యార్థులు 10 మంది మొత్తం 224 మంది విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేసిన రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు పేరు పేరునా నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర స్థాయి టాలెంట్ టెస్ట్‌లో విజేతలుగా నిలిచిన మొత్తం 11 మంది విద్యార్థులకు నక్క శ్రీనివాస్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.



# నైపుణ్యాభివృద్ధియే లక్ష్యం



సోమాజిగూడ,మేజర్ న్యూస్ :భారత ప్రభుత్వం యొక్క నైపుణ్యాభివృద్ధి, వ్యవస్థాపకత మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ మరియు డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్. ఏపీ ప్రొడక్టివిటీ కౌన్సిల్. ఆంధ్ర మరియు తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఒక్కరోజు అవగాహన సదస్సు స్థానిక టూరిజం ప్లాజా లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జస్టిస్ ఇవి వేణుగోపాల్ పాల్గొన్నారు. మరియు డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ తరవున ఆ శాఖ జాయింట్ డైరెక్టర్ శ్రీ నగేష్ , డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రీస్ పరిశ్రమల శాఖ వారి తరవున జాయిన్ డైరెక్టర్ ఎంఎస్సీ మీ మధుకర్ బాబు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రొడక్టివిటీ కౌన్సిల్ ఫర్ ఏపీ అండ్ తెలంగాణ వారు నిర్వహించారు. ప్రొడక్టివిటీ కౌన్సిల్ తరవున డాక్టర్ టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం శ్రామిక శక్తిలో నైపుణ్యం అంతరాలను తగ్గించడం మరియు సమ్మిళిత అభివృాఎద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఒక సమగ్ర చొరవుగా కనిపిస్తుంది మరియు నైపుణ్యాభివృాఎద్ధి సమగ్ర విధానాన్ని ప్రతిపాదిస్తుంది. ప్రారంభ ఉపన్యాసంలో కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం గురించి తెలుపుతూ డాక్టర్ టి శ్రీనివాస్ రఘు డైరెక్టర్ జనరల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్రంలో. స్కిల్ గేప్స్ స్టడీ నిర్వహించి ఆ స్కిల్ గ్యాప్ స్టడీ లో పేర్కొన్న లక్ష్యాలు మరియు ప్రయోజనాలు ప్రశంసనీయమైనవని తెలిపారు. మరియు. శిక్షణ మెరుగైన ఉద్యోగ నియామకాలు. స్వయం ఉపాధి మరియు మెరుగైన ఉపాధి నైపుణ్యాల ప్రాధాన్యత. నైపుణ్యం కలిగిన మరియు ఉద్యోగానికి సిద్ధంగా ఉన్న శ్రామిక శక్తిని సృాఎష్టించే లక్ష్యంతో సమలేఖనం అవుతుంది. ఈ స్టడీలో అందించిన సిఫార్సులు శిక్షణ. శిక్షణ దారుల అభివృాఎద్ధి కార్యక్రమాలు ఔత్సాహిక అభివృాఎద్ధి కార్యక్రమాలు నైపుణ్యాభివృాఎద్ధి కార్యక్రమాలు పరిశ్రమల అనుసంధానం మరియు సాఫ్ట్ స్కిల్స్ ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పై దృాఎష్టి పెట్టడం విజయవంతమైన నైపుణ్యాభివృాఎద్ధి కార్యక్రమాలకు కీలక భాగం. అదనంగా మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ఇంటర్ యూనివర్సిటీ వైవిధ్యం మరియు కలుపుకుపోవడానికి నిబద్ధతను ప్రదర్శిస్తాయి. డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంప్లాయ్మెంట్ అండ్ ట్రైనింగ్ తెలంగాణ జాయింట్ డైరెక్టర్ శ్రీ నగేష్ మాట్లాడుతూ డిఈటి తెలంగాణ అమలు చేస్తున్న జిల్లా నేతృాఎత్వంలోని కార్యక్రమాలు డైరెక్టరేట్ నేతృాఎత్వంలోని కార్యక్రమాలను మరియు రాష్ట్రంలోని ఐటిఐ కాలేజీ వారు ఇస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా స్ట్రైవ్ మరియు పరిశ్రమలకు అనుసంధానం చేస్తూ. స్టేట్ నోడల్ ఏజెన్సీగా నైపుణ్యాభివృాఎద్ధి మరియు ఇంటర్ యూనివర్సిటీ డెవలప్మెంట్ కేంద్ర మంత్రిత్వ శాఖ యొక్క స్కీమ్స్ సంకల్ప పీఎంకెవివై మరియు ఇతర నైపుణ్య అభివృాఎద్ధి కార్యక్రమాల గురించి తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ తరవున. జాయింట్ డైరెక్టర్ ఎంఎస్ఎమి శ్రీ మధుకర్ బాబు గారు ప్రసంగిస్తూ పరిశ్రమ శాఖ యొక్క సూక్ష్మ మరియు చిన్న తరహా పరిశ్రమల అభివృాఎద్ధి మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ గురించి వివరిస్తూ వాటిని సద్వినియోగ పరుచుకొని వివిధ పరిశ్రమలు ప్రైవేటు రంగ ఉద్యోగ అవకాశాలను చేజింగ్చుకోవాలి తెలిపారు. ఈరోజు కార్యక్రమంలో పాల్గొన్న మహిళలను ప్రోత్సహిస్తూ వారు ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని తద్వారా మహిళా సాధికారత సాధించాలని వారు దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకమైన పాత్రను పోషించి ఉత్తమ వ్యాపారవేత్తలుగా పరిశ్రమ యజమానులుగా మరియు ఉన్నత ఉద్యోగాలలో ఉండాలని వారికి ఉన్నటువంటి నైపుణ్యము ఓపిక నేర్చుకునే తత్వము పట్టుదల పురుషుల్లో అంతగా ఉండదని అందుకని ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలని ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని పిలుపునిచ్చారు. జస్టిస్ ఇవి వేణుగోపాల్ హై కోర్ట్ ఆఫ్ తెలంగాణ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. డైరెక్టరేట్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ తరవున జాయింట్ డైరెక్టర్ శ్రీ నగేష్ పాల్గొన్నారు. డైరెక్టెడ్ ఆఫ్ ఇండస్ట్రీస్ తరవున జాయింట్ డైరెక్టర్ ఎంఎస్సీ మధుకర్ బాబు పాల్గొన్నారు.



ప్రముఖ హీరో హరిష్‌కు త్యాగరాయగానసభలో కళానిలయం సురేందర్–పుష్పలత ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కారం జరిగింది. జంధ్యాల75వ జయంతి సభ ను కళానిలయంనిర్వహించింది. జంధ్యాల పురస్కారాన్ని ప్రదానం చేసారు. బర్ధిపూర్ పారిజాతకు సద్గుర ఘంటసాల ఇంటర్నేషినల్ అవార్డును ప్రదానం చేసారు. విజయబాబు, వంశీరామరాజు ,సుంకరసత్యనారాయణ స్వప్నశ్రీనివాస్,రోజాభారతివైయస్ఆర్‌మూర్తి,కేఇరాజు,గుంటిపిచ్చయ్య లింగారెడ్డి బహుదూర్,వసంతరాయలు అతిథులుగాపా ల్గొన్నారు

**. –ముషీరాబాద్,మేజర్‌న్యూస్**

# క్రమశిక్షణతో కూడిన విద్య ముఖ్యం : మేయర్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : క్రమశిక్షణతో కూడిన విద్యను నేటి విద్యార్థులకు అందించాలని, ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం బాచుపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాపీ ఫీట్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలు పాఠశాలలకు వెళ్లేందుకు అలవాటు పడేందుకు అనుగుణంగా స్కూల్ వాతావరణానికి ఉండాలన్నారు. అదే విధంగా పిల్లలకు మానసికంగా తమ ఇంటి వాతావరణాన్ని తలపించే విధంగా హ్యాపీ ఫీట్ ప్రీ స్కూల్ ఏర్పాటు చేసిన డైరెక్టర్ కే. పద్మావతి, ప్రిన్సిపల్ సౌజన్య, ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సాయి ముదిరాజ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, అజయ్ వర్మ, కౌసల్య కాలనీ ప్రెసిడెంట్ శివ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బడిపిల్లల కథల విజేత 'వలిపే రాంచేతన్'



మాచిరాజుఏ బాలసాహిత్య పీఠం వ్యవస్థాపకులు మాచిరాజు కామేశ్వరరావు నిర్వహించిన రాష్ట్రస్థాయి బాల రచయితల కథలపోటీలో వలిపే రాంచేతన్ 9వ తరగతి చదివే విద్యార్థిప్రజ్ఞాన్‌స్కూల్ విద్యార్థి.బడిపిల్లల కథలపోటీలో గెలిపొందారు .ఈ బాలుడు రాసిన అవకాశం-కథ పోటీలో గెలుపు సాధించింది.అవకాశం వచ్చినప్పుడు సద్వినియోగం చసుకోవాలని,అత్యాశకు పోయి అవకాశాలను చేజార్చునివ్వవద్దని ,అందరి ఆదర్శంగా ఉండాలనే నీతి ఈకథలో ఉంది.రాంచేతన్ తల్లి సత్యనీలిమ మంచి కవయిత్రికూడా. తన కుమారుని కథ ఎంపిక కావడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేసారు. విజేతలకు రవీంద్రభారతిలో బాలసాహితీవేత్తల చేతుల మీదుగా రాంచేతన్ బహుమతి అందుకున్నారు. **-ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

# ఘనంగా ముత్యాలమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ వాసుల కోరిన కోరికలు నెరవేరుస్తూ కొంగుబంగారంగా పూజలు అందుకుంటున్న ముత్యాలమ్మ అమ్మవారి 3వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద మాట్లాడుతూ అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, బిఆర్ఎస్



సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కాలనీ అధ్యక్షులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్, మధు, బాల మల్లేష్, సీనియర్ మహిళా నాయకురాలు ఇందిరా రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షులు డి.మల్లేశం, సభ్యులు తోకల నగేష్ రెడ్డి, తోకల కనకా రెడ్డి, చింతనూరి రాజు, రాములు, బాలకృష్ణారెడ్డి, బీసీఎన్ ఆచార్యులు, డి. సురేష్, ఐ. ప్రభాకర్ రెడ్డి, రవి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

# మేయర్‌కు ప్రజాభిమానాలు

## డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్నా తన దృష్టికి రాగానే ఆ సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటూ, మున్సిపల్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తూ ప్రజల కష్టాలలో నేనున్నానంటూ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి అండగా నిలుస్తున్నారని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానికంగా ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటున్నారని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కొనియాడారు. ఆదివారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ సురేష్ రెడ్డిలు మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిసి మేయర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా పలు శుభకార్యాలకు ముఖ్య అతిథులుగా హాజరు కాగలరని ఆహ్వానించిన సీనియర్ నాయకులు, స్థానిక కార్పొరేషన్ ప్రజలు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుల జగన్ యాదవ్, రవి కాంత్, ప్రవీణ్, దశరథ్, కుమార్ భూపతి, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, అజయ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజన్ కటాస్-విపన్ మూవ్‌మెంట్

## కుముతిలో అత్యున్నత ప్రతిభను కనబర్చిన మాస్టర్స్ మెమొంటోల ప్రధానం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఎల్.బి.నగర్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో ఆదివారం మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులతో స్టేడియంలో కిటకిటలాడింది. న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన " 3వ ఇంటర్నేషనల్ ఆల్ స్టయిల్స్ మార్షల్ ఆర్ట్స్ ఛాంపియన్‌షిప్-2024"పోటీల్లో శ్రీలంకా ,బంగ్లాదేశ్,భారతదేశంలోని పలు రాష్ట్రాలనుంచి సుమారు 3వేల మంది పాల్గొన్నారు. సినీయర్ సిటిజన్స్ తరపున నిర్వహించిన కటాస్-విపన్ మూవ్‌మెంట్-కుమితి ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన భారతదేశంలోని ఏనిమిది మంది మాస్టర్లకు అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్,టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ పి.వి. శ్రీరాములు చేతులమీదుగా మెమొంటో ట్రోఫీ ప్రధానం కార్యక్రమం జరిగింది. ఈ టోర్నమెంట్ నిర్వాహకులు సినీయర్ సిటిజన్స్ క్యాటగిరిలో మొదటి,రెండవ, మూడవ స్థానంలో నిలిచిన మాస్టర్లు అయిన పి.రత్నమాల,జి. అరుణ,వై. ఉషారాణి,ఎస్. దుర్గా రావు,కె. సంపత్,సయ్యద్ గ్యాజ్ బాషా, పి.జానకిరాములు,ఎస్.సీనియర్ సిఫు డా. అజీత్ (ప్రమోద్‌కుమార్)లు కటా-కుముతే,వేపన్ ఈవెంట్లలో అత్యుత్తమ ప్రదర్శనను కనబర్చినందుకు అసోసియేషన్ ఫౌండర్ పి.వి.శ్రీరాములు వారందరికి ప్రత్యేకంగా సత్కరించి, మెడల్‌ను,ట్రోఫిని అందజేసి,అభినందనలు తెలియజేశారు. ఇదిలా ఉండగా కొన్ని అనివార్య కారణాలవల్ల సినీ నటుడు సుమన్ తల్వార్ ఈ కార్యక్రమంలో గైర్హాజారు కావడంతో మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు కాస్త నిరాశకు గురిఅయ్యారు.





## 'ఆరాధన'టీవీ న్యూస్ ప్రజెంటర్స్‌పురస్కారాలను ప్రదానం



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఆరాధన సంస్థ వ్యవస్థాపకులు లోకం కృష్ణయ్యజర్నలిస్టు ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో టీవీ న్యూస్ ప్రజెంటర్స్‌పురస్కారాలను ప్రదానం చేసారు.జొన్నలగడ్డసరోజ,కార్తీక్,గౌతం కుమార్,జానకి సంతోశ్,జి.శ్రీలత,జి.జ్యోతి, సృజన,టి.తేజస్వి ప్రియాంక, స్వాతిమైత్రేయ,సునీల్ చెరుకూరి, రవళి,కే.దీపిక,నవీన్‌కుమార్,, దర్మజ్యోతి,బండారు ధనలక్ష్మి,ప్రజ్వల రవళి-పురస్కారాలను అందుకున్నవారిలో ఉన్నారు.నిర్మల,రమణబాబు, భరత్‌రెడ్డి,వీర భోగవసం తరాయ లుక.విజయలక్ష్మిలు పాల్గొన్నారు.చిల్లా రాజశేఖర్‌రెడ్డి, శైలజ,ఉమర్‌ఖాన్ అతిథులుగా పాల్గొన్నారు.జస్టిస్ ఏ.రామలింగేవ్వరరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. లంకలక్ష్మినారా యణ,యుగేం ధర్‌రెడ్డి,జి. హనుమంతరావు అతిథులుగా హాజరయ్యారు.